ఘనంగా శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి కల్యాణం

నవతెలంగాణ-వేములపల్లి

మండలంలోని ఆమనగల్ గ్రామంలో శ్రీశ్రీశ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో స్వామివారి కల్యాణం సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయం చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు అశోక కుమారి ఆధ్వర్యంలో తెల్లవారుజామున స్వామి వారి కళ్యాణం ఎంతో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం కొప్పుర కోటయ్య ముదిరాజ్, మంగమ్మ జ్ఞాపకార్థంగా వారి కుమారులు కొప్పెర వెంకట నరసయ్య ముదిరాజ్, అరుణ, కొప్పెర లక్ష్మయ్య ముదిరాజ్, శోభారాణి పెద్ద ఎత్తున పదివేల మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయం చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు, మాజీ చైర్మన్ మద్దేబోయిన శ్రీనివాస్, ఆమనగల్లు మత్స్య శాఖ అధ్యక్షులు మద్దేబోయిన పెద్ద వెంకన్న, ఉపాధ్యక్షులు చెన్నబోయిన శ్రీనివాస్, బిఆర్ఎస్ గ్రామ శాఖ మాజీ అధ్యక్షులు వల్లంపట్ల వెంకన్న, శ్రీకాంత్, దేవాలయం కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

మగ శిశువు లభ్యం

నవతెలంగాణ-చండూరు



మగ శిశువు లభ్యమైన ఘటన మండలంలోని బంగారిగడ్డ గ్రామ శివారులో సోమవారం చోటు చేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ..అదే గ్రామానికి చెందిన రైతు సుంకరి యాదయ్య వ్యవసాయ భూమిలో అప్పుడే పుట్టిన మగ బిడ్డను ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్లారు. ఈ మేరకు ఆ గ్రామస్తులు చూసి వెంటనే పోలీసులకు, సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చారు. వెంటనే పోలీసులు చేరుకొని 108 ఆంబ్యులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం నల్లగొండలోని ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలిస్తుండగా మార్గ మధ్యలో చనిపోయినట్లు ఎస్సై సురేష్ తెలిపారు. శిశువును నల్లగొండలోని ప్రభుత్వ హాస్పిటల్‌కి పోస్ట్ మార్టం నిమిత్తం తరలించారు. ఈ విషయం గురించి ఆ గ్రామ కార్యదర్శి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ధాన్యం కొనుగోలుకు సన్నద్ధం..!



ఉమ్మడి నల్గొండ జిల్లాలో ఏప్రిల్ ఒకటి నుంచి ధాన్యం కొనుగోలు చేసేందుకు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. రైతులు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొస్తే వెంటనే కొనుగోలు చేసేందుకు అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. ధాన్యం కొనుగోలుపై జిల్లా అదరపు కలెక్టర్లు జిల్లా పౌరసరఫర శాఖ అధికారులతో ప్రభుత్వం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. దీంతో నల్గొండ జిల్లాలో కొనుగోలుపై శిక్షణ తరగతులను మంగళవారం ప్రారంభించ నున్నారు. దీనికి అవసరమైన కార్యచరణ రూపొందిస్తున్నారు. గత ఏడాది ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా యాసంగిలో 13 లక్షల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ఈ ఏడాది నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీటి నిలువలు లేకపోవడం ఎడమ కాలువ పరిధిలో క్రాఫ్ హాలిడే ప్రకటించడంతో గత ఏడాదితో పోలిస్తే సగం కంటే తక్కువగానే ధాన్యం దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 786 కొనుగోలు కేంద్రంలో ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు.

• ఏప్రిల్ 1 నుంచి ధాన్యం సేకరణ • కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

గతేడాది యాసంగి లో 13 లక్షల టన్నుల ధాన్యమును అధికారులు కొనుగోలు చేశారు ఏడాది యాసంగిలో కరువు పరిస్థితి నెలకొనడంతో ధాన్యం దిగుబడి తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు ప్రధానంగా నాగార్జునసాగర్ ప్రాజెక్టులు నీటినిలువలు లేకపోవడం, ఎడమ కాలువ పరిధిలో గ్రాఫ్ హాలిడే ప్రకటించడంతో గత ఏడాదితో పోలిస్తే సగం కంటే తక్కువగానే అంటే సుమారు 7 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం నిలువలు వస్తాయని అధికారులు అంచనా వేస్తున్నారు. నల్గొండ జిల్లాలో ఐదు లక్షల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వస్తుందని ముందుగా భావించిన, సన్నధాన్యం, సాగు నీటి కటకట తో చాలా చోట్ల పంటలు ఎండిపోవడంతో కొనుగోలు కేంద్రాలక మూడు లక్షల టన్నుల వరకు రావచ్చు అని భావిస్తున్నారు. సూర్యాపేట జిల్లాలో హుజూర్‌నగర్ కోదాడలో సాగు గణనీయంగా తగ్గడంతో జిల్లా వ్యాప్తంగా సుమారు రెండు లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అధికారులు అంచనాలో ఉన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో మూసిలో ఆశాజనకంగా నీళ్లు ఉండటంతో ఇక్కడ రెండు లక్షల టన్నుల వరకు వస్తుందని భావిస్తున్నారు. గత సీజన్‌తో పోలిస్తే తక్కువ ధాన్యం వస్తుందన్న కొనుగోలు సులభంగా జరిగే అవకాశం ఉంది.

ఉమ్మడి జిల్లాలో 786 కొనుగోలు కేంద్రాలు..

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 786 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసేందుకు అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. నల్గొండలో 270 సూర్యాపేటలో 218 యాదాద్రి భువనగిరిలో 298 కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేయాలని ప్రతిపాదన చేశారు. ప్రభుత్వం దొడ్డు ఏ గ్రేడ్ ధాన్యానికి రూ. 2203, సాధారణ రకానికి రూ. 2183 మద్దతు ప్రకటించింది మద్దతు ధర కంటే తక్కువగా సన్న రకాలకు కొనుగోలు చేయవద్దని నాణ్యతను బట్టి ఎక్కువ ధర చెల్లించాలని అధికారులు మిల్లర్లకు సూచిస్తున్నారు. అధికారుల ఆదేశాలు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదంటూ రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రాలలో తప్పనిసరిగా మద్దతు ధరకు ధాన్యాన్ని కొనుగోలు చేయనున్నారు.

స్పష్టత లేని సీఎంఆర్..

గతేడాది యాసంగి ధాన్యాన్ని గత ప్రభుత్వం సీఎంఆర్ బియ్యంగా చెల్లించడం కాకుండా టెండర్లు నిర్వహించి అమ్మకానికి పెట్టింది దీంతో కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు ఈ ధాన్యాన్ని కొనుగోలు చేశాయి. ఇప్పుడు తాజాగా కొనుగోలు చేసే ధాన్యం తమ మిల్లులకు ఇస్తే వాటిని మరాడించి సీఎం ఆర్ బియ్యంగా ఇవ్వాలా లేదంటే ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేయాలా అనే అంశంపై స్పష్టత ఇవ్వాలని మిల్లర్లు కోరుతున్నారు. గత సీజన్లో తాము హమాలీలతో పాటు ఇతర చార్జీలను చెల్లించి ధాన్యాన్ని మిల్లుల వద్ద అన్లోడ్ చేసుకుంటే ప్రభుత్వం ఆ చార్జీలను సైతం చెల్లించలేదని వారు పేర్కొంటున్నారు. మరోవైపు అధికార వర్గాలు మాత్రం వీలులకు కేటాయించే దాన్యం మరాడించి ప్రభుత్వానికి సీఎంఆర్ రూపంలోనే ఇవ్వాల్సి ఉంటుందని చెబుతున్నారు దీనిపై ప్రభుత్వం నాలుగైదు రోజుల్లో అధికారిక ప్రకటన చేస్తుందని మిల్లర్లు భావిస్తున్నారు.



సాగర్‌ను సందర్శించిన వియత్నాం మీడియా

నవతెలంగాణ-నాగార్జునసాగర్

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్‌ను సోమవారం వియత్నాం దేశ మీడియా ప్రతినిధులు సందర్శించారు. తెలంగాణ ప్రభుత్వం మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ రిసోర్స్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూట్లో మార్చి 18 నుండి మార్చి 30 తారీఖు వరకు జర్నలిజం-పబ్లిక్ రిలేషన్స్ అనే అంశంపై వియత్నాం మీడియా ప్రతినిధులకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. వియత్నాం మరియు ఇండియా సాంకేతిక మరియు ఆర్థిక సహకారంలో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా సోమవారం నాగార్జునసాగర్‌లోని నాగార్జున కొండ మ్యూజియం, నాగార్జునసాగర్ డ్యామ్‌ను సందర్శించారు. అనంతరం బుద్ధవనం చేరుకున్న వియత్నం మీడియా ప్రతినిధులకు మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాసరావు, ఆర్ఐ శ్రీనివాసరెడ్డి లు ఘనంగా స్వాగతం పలికారు. బుద్ధ వనం సందర్శించిన అనంతరం ఈ బృందము మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు. మహా స్తూపం సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన బుద్ధవనం డాక్యుమెంటరీని స్క్రీన్ పై వీక్షించారు. వీరితోపాటు మర్రి చెన్నారెడ్డి హ్యూమన్ పిక్చర్స్ డెవలప్మెంట్ ఇన్స్టిట్యూషన్ నోడల్ అధికారులు వద్ల శ్రీనివాస్, డాక్టర్ కుందోజు సురేష్ కుమార్, శరత్, స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ, బుద్ధవనం సూపర్వైజర్ విష్ణు తదితరులు ఉన్నారు.

నేడు 5కే రన్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఓటరు అవగాహనలో భాగంగా నేడు ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు ఎన్జి కళాశాల నుండి క్లాక్ టవర్ వరకు 5 కే రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఎన్జి కళాశాల నుండి ప్రారంభం కానున్న ఈ 5 కే రన్ లో జిల్లా కలెక్టర్ హరిచందన తో పాటు జిల్లా అధికారులు, సిబ్బందితో పాల్గొంటారు.

ఘనంగా హోలీ వేడుకలు



నల్లగొండటౌన్

• వేడుకల్లో పాల్గొన్న, శాసనమండలి చైర్మెన్ గుత్తా ,ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండటౌన్

జిల్లాలో హోలీ సంబరాలు ఘనంగా జరిగాయి. జిల్లా కేంద్రంలో సోమవారం ఉదయం నుంచే యువతీయువకులు. విద్యార్థులు రంగుల పొట్లాలతో వీధుల్లో సంచరిస్తూ ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ రంగునీళ్ల చల్లు కుంటూ కేరింతలు కొడుతూ ఆనందంగా గంతులు వేశారు.

పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో నాయకులు, కౌన్సిలర్లు, అభిమానుల మధ్య రంగులు చల్లుకొని హెరీలీ వేడుకులను వైభవంగా జరుపుకున్నారు. బి ఆర్ ఎస్ రాష్ట్ర కార్యదర్శి చాడ కిషన్ రెడ్డి తన నివాసం వద్ద లంబాడి నృత్యాల మధ్యలో హోలీ వేడుకలు ఘనంగా జరుపుకున్నాడు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ చందనా దీప్తి హోలీ సంబరాలను జరుపుకున్నారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ హోలీ రంగుల పండుగ అందరికీ సంతోషం కలగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆడిషనల్ ఎస్పీ రాము నాయక్, డి.ఎస్.పి శివరాం రెడ్డి, సీఐలు డానియల్, సత్యనారాయణ, పోలీస్ అధికారులు సంఘం అధ్యక్షుడు జయరాజు, సోమయ్య సిబ్బంది పాల్గొన్నారు.పట్టణంలోని హనుమాన్ నగర్, వెంకటేశ్వర కాలనీ, శాంతినగర్, పద్మావతి కాలనీ, బి టి ఎస్, సావర్కర్ నగర్, రామగిరి, బస్టాండ్, ఆర్టీసీ కాలనీ, దేవరకొండ రోడ్,క నకదుర్గ కాలనీ, ఎస్ ఎల్ బిసి, తదితర వీధుల్లో చిన్న, పెద్దా తేడా లేకుండా రంగులు పూసుకున్నారు. గడియారం సెంటర్లో యువకులు పెద్దఎత్తున అలాయ్బలాయ్ తీసుకుంటూ రంగులు పూసు కుంటూ ఆనందకేళిని జరుపుకున్నారు. వీధుల్లో యువ కుల సందడి కనిపించింది. రంగుల అమ్మకాలు జోరుగా జరిగాయి. కొందరు మిత్రులు హెరీలీ సంబ రాలు అనంతరం విందుల్లో మునిగితేలారు.

ఐద్వా ఆధ్వర్యంలో....

పట్టణంలోని గొల్లగూడ లో ఐద్వా ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు ప్రభావతి, కాలనీవాసులు పాల్గొన్నారు.

గుత్తా క్యాప్ కార్యాలయంలో..

శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో హెంలీ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా పలువురు నేతలు హెంలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

టీఎస్‌యూటీఎఫ్ ఆధ్వర్యంలో..

టీఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ కార్యాలయంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎం రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సప్తవర్ణ శోభితమైన ప్రకృతిలో అందరూ సమానమన్న భావనతో, అపరిమితమైన ప్రకృతి సంపదలు గాలి, నీరు ,ఎండ అందరికీ సమానంగా తరతమ భేదాలు లేకుండా అందిస్తున్న విషయం మనందరి తెలిసిందే అన్నారు. సమాజంలో అందరికీ సమాన అవకాశాలు దొరికి, అందరూ ఎదిగి ఈ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని, అభ్యుదయంతో, ప్రగతిశీల భావనలతో తమ జీవితాలను కొనసాగించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా అధ్యక్షులు ఎడ్ల సైదులు, ప్రధాన కార్యదర్శి పెరుమాళ్ళ వెంకటేశం, కోశాధికారి నర్రా శేఖర్ రెడ్డి జిల్లా కార్యదర్శులు గేర నరసింహ, నలపరాజు వెంకన్న, ఆడిట్ కన్వీనర్ మురళయ్య, యరనాగుల సైదులు మరియు రాఫెల్,సైదులు, కొమర్రాజు సైదులు లక్ష్మీనారాయణ, రాజశేఖర్, రవీందర్, వెంకట్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, రవీందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



నకిరేకల్

నల్గొండ కలెక్టరేట్ : జిల్లా న్యాయశాఖ ఉద్యోగుల సంగం అధ్యక్షులు మాతంగి వీరబాబు ఆధ్వర్యంలో హెరాలీ సంబరాలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి నాగరాజుకు హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సంబరాలలో న్యాయశాఖ ఉద్యోగులు గిరి, జంగయ్య, వంశీ, చిన మల్లయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

చండూరు : మండలంలో, మున్సిపల్ కేంద్రంలో సోమవారం హోలీ పండగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే తమ తమ గ్రామంలో చిన్నా పెద్ద భేదం లేకుండా చిన్నారులు, పెద్దలు, మహిళలు, యువతీయువకులు రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుని హోలీ పండుగలో పండుగలు పాల్గొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో



నల్లగొండటౌన్

మున్సిపల్ చైర్‌పర్సన్ తోకల చంద్రకళ వెంకన్న, కౌన్సిలర్లు, జర్నలిస్టులు సంగెపు మల్లేష్, జక్కలి నాగరాజు, తండు సాగర్ గౌడ్, ఎంపీటీసీలు, వివిధ గ్రామ మాజీ సర్పంచులు, చండూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు గురుభిక్షమయ్య, ట్రస్ట్ కమిటీ చైర్మన్ కోమటి వీరేశం, పులిపాటి ప్రసన్న పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి గంజి శ్రీనివాసులు, పందుల సత్యం, మహిళలు, గ్రామ పెద్దలు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

పెద్దవూర : నియోజకవర్గ ప్రజలకు బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్, శ్రీ వైష్ణవి కన్ స్ట్రక్షన్స్ అధినేత బుసిరెడ్డి పాండు రంగారెడ్డి హోలీ పండుగ సందర్భంగా శు భాకాంక్షలు తెలిపారు. ప్రేమ, ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే హోలీ రంగుల పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని, ప్రేమ, ఆప్యాయత సంతోషాల హరివిల్లుగా, శాంతి సౌభ్రాతృత్వానికి ప్రతీకగా నిలిచే హోలీ రంగుల పండుగను అందరూ ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు. సహజ సిద్ధమైన రంగులతో సాంప్రదాయ పద్ధతులతో రంగుల పండుగను సంతోషంగా జరుపుకోవాలన్నారు.

నకిరేకల్ :హోలీ పండుగను పురస్కరించుకొని స్థానిక పన్నాల గూడెం ఎమ్మెల్యే వేముల వీరేశం క్యాంపు కార్యాలయం నుండి మెయిన్ సెంటర్ వరకు జాలిగాహుషారుగా హోలీ సంబరాలు అంబరాన్ని అంటాయి. డిజె సౌండ్‌తో భారీ ర్యాలీ అసాంతం ప్రశాంతంగా జరిగింది. స్థానిక మెయిన్ సెంటర్ లో ఎమ్మెల్యే వీరేశం ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత రాష్ట్రంలో నిరంకుశ పాలన తొలగిపోయిందన్నారు. టిఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రంలో సాధించిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. డాంబికాలు చెబుతూ ప్రజలను మభ్యపెట్టి పాలన సాగించిన తీరును ప్రజలకు వివరించారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఆనాటి మంత్రి తీరును విమర్శించారు. ఈ కార్యక్రమంలో బీసీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పూజర్ల శంభయ్య, ఎంపీపీ బాచుపల్లి శ్రీదేవి గంగాధర్ రావు, పిఎసిఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, నాయకులు బ్రహ్మదేవర రమేష్, నకిరేకంటి ఏసు పాదం, దాసరి వీరార్జున్ రెడ్డి, పన్నాల రాఘవరెడ్డి, నకిరేకంటి నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ షిరిడి సాయిబాబా సంస్థాన్ వారి ఆధ్వర్యంలో హోలీ పండుగను



చండూరు

పురస్కరించుకొని ఐశ్వర్య సాయి మందిరం నుండి బాజాభజంత్రీలు మేళ తాళాలతో అంగరంగ వైభవంగా పురవీధుల గుండా సాయినాధునికి హెరాలీ వసంతోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు వనమా వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి యాట మధుసూదన్ రెడ్డి, కోశాధికారి ఉప్పల వెంకటరమణ, ఉపాధ్యక్షుడు గట్టు శ్యాంసుందర్, సహాయ కార్యదర్శులు బాణాల రామ్ రెడ్డి, నోముల గోవిందరాజులు, ఆర్గనైజింగ్ సెక్రటరీలు వలిశెట్టి స్వప్న, నోముల కృష్ణవేణి, దుర్గి మురళీధర్ శర్మ బండారు వేణుగోపాల్, కూరెళ్ళ శ్రీనివాస్, దాచేపల్లి శ్రీనివాస్, జోగ్రీగల శ్రీనివాస్, కందగట్ల పవన్, బ్రహ్మదేవుర వేణు, బొబ్బలి నరసింహారెడ్డి పాల్గొన్నారు.

నకిరేకల్ : నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో హోలీ పండుగను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ ఆధ్వర్యంలో హోలీ సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు కలిసి మెలిసి సంతోషంగా సాగాలనే సందేశాన్ని ఈ పండుగ ఇస్తుందన్నారు. ప్రకృతి మెచ్చే రంగులతో హెరాలిని ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని, అందరికి హెరాలీ శుభాకాంక్షలు తెలిపారు.

నాగార్జునసాగర్ : నాగార్జునసాగర్‌లో హెరాలీ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. నల్లగొండ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి ఆయన నివాసంలో కాంగ్రెస్ కార్యకర్తలు,నాయకులతో కలిసి ఘనంగాహోలీ వేడుకలను జరుపుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో అనుసరిస్తున్న ప్రజాపాలనలో అటు సంక్షేమం ఇటు అభివృద్ధి ఫలాలు అందరి కుటుంబాల్లో సప్త వర్ణ రంగుల శోభను నింపుతాయని అన్నారు. హ్యాపీ హోలీ అంటూ యువత సోమవారం తెల్లవారుజాము నుంచే పండుగ సంబరాల్లో పాల్గొన్నారు. కలర్‌ఫుల్ పండుగ వేడుకల్లో నాగార్జునసాగర్ సరికొత్త అందాలను సంతరించుకుంది. ముఖ్యంగా హోలీ వేడుకల్లో యువత ఉత్సాహం అంతాఇంతా కాదు. చిన్నా, పెద్దా అందరూ కలిసి హోలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఒకరికి ఒకరు రంగులు పూసుకుంటూ కలర్‌ఫుల్ పండుగను ఎంజాయ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రసాద్, కౌన్సిలర్ మంగత నాయక్ కాంగ్రెస్ నాయకులు రమావత్ మోహన్ నాయక్, రాంబాబు, రాజా రమేష్ యాదవ్, పగడాల నాగరాజు, రంగారెడ్డి, చిన్ని, శంకర్, బాలాజీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్: హోలీ వేడుకలను చిట్యాల మండలంలో సోమవారం ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. రంగులను చేబూని ఒకరిపై ఒకరు చల్లుకొని, ఒకరికి ఒకరు రంగులు పూసుకొని హెరాలీ సంబరాలను ఉత్సాహంతో జరుపుకున్నారు. చిన్నారులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున వీధుల్లోకి వచ్చి రంగు నీళ్లను రంగులను ఒకరిపై ఒకరు చల్లుకుంటూ కేరింతలు కొడుతూ హోలీ సంబరాలు జరుపుకున్నారు. చిట్యాల పట్టణంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి దుర్గ మాత గుడి వద్దకు రాగానే కౌన్సిలర్లు అఖిలపక్ష నాయకులు రంగులు చల్లి హోలీ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా రోడ్డుపై వెళ్తున్న మాజీ జెడ్పిటిసి శేపూరి యాదయ్యను మహిళలు చుట్టుముట్టి ఆయనకు రంగులు పూసి ఆనందాన్ని వ్యక్తం చేస్తూ హెరాలీ శుభాకాంక్షలు తెలిపారు. వివిధ పార్టీల నాయకులు హోలీ వేడుకల్లో పాల్గొని ఒకరికొకరు రంగులను చల్లుకొని హోలీ సంబరాలను ఉత్సాహంతో జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు పొన్నం లక్ష్మయ్య, గోధుమగడ్డ జలేందర్ రెడ్డి,



మిర్యాలగూడ

నారబోయిన శ్రీనివాస్, గుండెబోయిన సైదులు, గంట శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య , కోనేటి కృష్ణ, రెముడాల లింగుస్వామి, సిలువేరు శేఖర్, జిట్ట బొందెయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రముఖులు, వ్యాపారస్తులు, యువజన సంఘాల నాయకులు, పట్టణ ప్రజలందరూ పాల్గొన్నారు.

మిర్యాలగూడ : హోలీ సంబరాలు ఊరు వాడ ఘనంగా నిర్వహించారు. చిన్నారులు మహిళలు పెద్దలు అన్ని వర్గాల ప్రజలుహోలీ రంగులు పూసుకుంటూ మౌలి పండుగ జరుపుకున్నారు. డప్పు, వాయిద్యాల మధ్యహోలీ వేడుకలు జరిపారు. ఆయా స్వచ్ఛంద సంస్థలు క్లబ్బులు ఆధ్వర్యంలో హోలీ వేడుకలు ఘనంగా జరిగాయి. .యోగా క్లబ్ మిర్యాలగూడ ఆధ్వర్యంలో ఘనంగాహోలీ



కొండమల్లేపల్లి

సంబరాలు జరుపుకొన్నారు. ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి రంగులు అద్ది శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శరీరానికి వ్యాయామం, యోగాతో అందరితో ఆనందోత్సవంగా గడపటం కూడా అవసరమని అన్నారు. ప్రజలందరూ కలసి సుఖసంతోషాలతో జరుపుకోహోలీ లాంటి పండుగలను పర్యావరణాన్ని, ఆరోగ్యాన్ని కాపాడే సహజసిద్ధ రంగులను మాత్రమే చల్లుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమం లో కోలా సైదులు, పైడిమర్రి సురేష్, నాగేశ్వర్ రావు, గుడిపాటి కోటయ్య సుదర్శన్ రెడ్డి, దయాకర్ రెడ్డి, కంచర్ల వెంకటేశ్వర్లు, రాజేంద్ర ప్రసాద్, అంజిరెడ్డి, మక్క, హరి, లింగయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : సోమవారం హోలీ పండుగ సందర్భంగా కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఆయా గ్రామాలలో కులమత బేధాలు లేకుండా చిన్నారులు ,పెద్దలు ,మహిళలు వృద్ధులు వావి వరసలు లేకుండా ఒకరికొకరు రంగులు పూసుకొని వెదజల్లుకుంటూ ఘనంగా హెరాలీ వేడుకలు జరుపుకున్నారు. గ్రామాలలో ఏ వీధిలో చూసిన ప్రజలు రంగులు చల్లుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

మిర్యాలగూడ : పట్టణంలో గిరిజన ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా హోలీ నిర్వహించుకున్నారు. రంగులతో ఆటపాటలతో స్థానిక శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి , డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, గిరిజన యువ నాయకులు దీరావత్ స్కైలాబ్ నాయక్,డీఎస్పీ రాజశేఖర రాజు, ఆర్డీఓ శ్రీనివాస్ రావు మండల విద్యాధికారి బాలాజీ నాయక్ లకు కలిసి హెరాలీ శుభాకాంక్షలు తెలియజేసినారు.. అనంతరం మాట్లాడుతూ పట్టణంలోని ప్రజలందరూ వారి యొక్క జీవితాలలో సుఖశాంతులతో ఆనందదాయకముగా గడపాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొర్ర కృష్ణ కాంత్ నాయక్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు బాణావత్ సైదులు నాయక్ ఉపాధ్యక్షులు తిరుపతి నాయక్, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు వెంకన్న నాయక్, మండల అధ్యక్ష కార్యదర్శులు స్కైలాబ్ నాయక్ హరినాయక్ భాష నాయక్, సీతారాం నాయక్ తులసి రామ్ నాయక్, చిన వెంకన్న, నాయక్,సక్రు నాయక్ ఉద్యోగ సంఘాల నాయకులు బాబు సింగ్ నాయక్ భీమ్లా నాయక్ భాషా నాయక్ ప్రజా ప్రతినిధులు కౌన్సిలర్ రవి నాయక్ మాజీ సర్పంచ్ శ్రీను నాయక్ ఉద్యోగ నాయకులు జగన్ నాయక్, తదితరులు భారీ సంఖ్యలో హాజరైనారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
మంగళవారం | మార్చి 26, 2024 | www.navatelangana.com

అయ్యప్పస్వామి పుట్టినరోజు వేడుకలు



నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని రామాలయంలో గల అయ్యప్ప స్వామి పీఠం వద్ద అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఐల. శీను గురు స్వామి, చిట్యాల శ్రీను గురు స్వామి, అలిశెట్టి శ్రీను గురు స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ నాగరాజు, ఉప్పాడ మోహన్ రెడ్డి, యారవ సురేష్,వజ్రం సత్యనారాయణ, రాజు, సుక్కి, దుర్గారావు, సురేందర్, అమర్నాథ్ ,పెద్దిరాజు, వంశీ, సతీష్, వీర్ రెడ్డి, సాయి తదితరులు పాల్గొన్నారు.

వేణుగోపాలస్వామి కల్యాణ బ్రహ్మోత్సవాలు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని తొగర్రాయి గ్రామంలోని ప్రాచీన రుక్మిణి సత్యభామ గోదాదేవి సమేత శ్రీ సంతాన వేణుగోపాల స్వామి వారి వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. సోమవారం కల్యాణ మహోత్సవంలో బాగంగా ధ్వజారోహణ అనంతరం దంపతులకు స్వామి వారి గరుడ ప్రసాదం స్వీకరిస్తే సంతానం కలుగుతుంది ఇక్కడి భక్తుల విశ్వాసం. వందల సంవత్సరాలుగా ఇక్కడ దంపతులకు స్వామి అనుగ్రహముతో సంతానం కలిగిందని పెద్దలు చెప్తారు. అందుకే స్వామికి శ్రీ సంతాన వేణుగోపాల స్వామి అని పేరు వచ్చిందని దేవాలయ అర్చక పురోహితులు తెలిపారు.వేద పండితులు ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహిస్తున్నారు.రాత్రికి ఎదురుకోలు దివిటీ ఉత్సవం స్వామివారి తిరుకళ్యాణ మహోత్సవం జరగును.ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ యాదా వేంకటేశ్వర్లు, ధర్మకర్తలు యాదా రమేష్, శ్రీనివాసరావు, నరసింహారావు, సురేష్ దేవాలయ కమిటీ సభ్యులు నందుల శాస్త్రి, హనుమంతరావు, సింగరయ్య, ఏడుకొండలు, వీరబాబు పాల్గొన్నారు.

యథేచ్ఛగా బెల్ట్ దందా..!

- ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా జోరుగా అమ్మకాలు

నవతెలంగాణ-చివ్వేంల

మండలంలో బెల్ట్ షాపుల దందా మూడు బాటిల్లు.. ఆరు బీర్ల అమ్మకంగా తయారైంది. సాధారణ సమయాల్లో ఎక్సైజ్ శాఖ అధికారుల అండదండలతో వైన్‌షాపులను తలపించే విధంగా దందా సాగిస్తున్న బెల్ట్‌షాపు ఓనర్లు.. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలోనూ పెద్దగా వెనకడుగు వేయకపోవడం గమనార్హం. వైన్‌షాపులకు అనుబంధంగా నడుస్తున్న బెల్ట్‌షాపులు ఇంకా దర్జాగానే అమ్మకాలు సాగిస్తుండటం గమనార్హం. పార్లమెంట్ ఎలక్షన్ షెడ్యూల్ విడుదలై వారం కావస్తున్నప్పటికీ మండలంలో బెల్ట్ షాపుల నిర్వహణ జోరు ఏమాత్రం తగ్గలేదు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ బెల్ట్ షాపులు యధావిధిగా కొనసాగుతుండటం, పైగా బెల్ట్ షాప్ నిర్వాహకులను ప్రోత్సహించేలా వైన్ షాప్ యజమానులు క్రెడిట్ పై మద్యం సరఫరా చేస్తూ ఎన్నికల నిబంధనలను తుంగలో తొక్కుతున్న సంబంధిత ఎక్సైజ్ అధికారులు బెల్ట్ షాపులను అదుపు చేయటానికి పైపై దాడులు నిర్వహిస్తూ మొద్దు నిద్రలో ఉన్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.

కనిపించని ఎక్సైజ్ అధికారుల దాడులు ?



మండల వ్యాప్తంగా విచ్చలవిడిగా బెల్ట్ షాపులలో మద్యం అమ్ముతున్న వాటిని అదుపు చేసే దిశగా ఎక్సైజ్ అధికారులు కనిపించడం లేదని ఆయా గ్రామాల ప్రజలు భావిస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపు యజమానులు ఎన్నికల కోడ్ పేరు చెప్పి, మరి ఎక్కువ రేట్లకు మద్యాన్ని అమ్ముతున్నప్పటికీ బెల్ట్ షాపులను కట్టడి చేయవలసిన ఎక్సైజ్ అధికారులకు బెల్ట్ షాపులు కనిపించడం లేదా ? అని, ఎన్నికల కోడ్‌కు ముందు లాగే ఇప్పుడు కూడా బెల్ట్ షాపులపై దాడులు చేయకుండా మద్యం షాపు యజమానులతో చేతులు కలిపారా..? అని గ్రామాల్లోని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇకనైనా ఎక్సైజ్ శాఖ అధికారులు గ్రామాల్లో దాడులు ముమ్మరం చేసి బెల్ట్ షాపులను కట్టడి చేయాలని, బెల్ట్ షాపులకు అండగా ఉన్న వైన్ షాప్ యజమానులపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల్లోని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

వైన్‌షాప్ యజమానుల సహకారంతోనే బెల్ట్ దందా !

సూర్యాపేట జిల్లాకు కూత వేటు దూరంలో ఉన్న మండలం కావటం జిల్లా కేంద్రానికి నలుదిక్కుల విస్తరించి ఉండడంతో బెల్ట్ షాపుల దందా మూడు ఫుల్ బాటిళ్లు ఆరు బీర్ బాటిల్‌గా కొనసాగుతోంది. ఎన్నికల నిబంధనలో భాగంగా లైసెన్స్ పొందిన వైన్ షాప్ మినహా ఎలాంటి బెల్ట్ షాపులు నిర్వహించడానికి వీలు లేదు. కానీ మండలంలో దాదాపు అన్ని గ్రామాల్లో బెల్ట్ షాపుల నిర్వహణ యధాతథంగా కొనసాగుతోంది అని, బెల్ట్ షాపులు కొనసాగడానికి చాలావరకు వైన్ షాప్ యజమానులు బెల్ట్ షాపులకు మద్యం అమ్ముతూ తమ ఆదాయానికి లోటు లేకుండా చేసుకుంటున్నారు అని, ఎక్కువగా అమ్ముడుపోయే బ్రాండ్ మద్యాన్ని బెల్టు షాపులకు ఇచ్చి వైన్ షాప్ లో కావాలని కొరత సృష్టించి మద్యం కోసం వచ్చిన వారిని బెల్టు షాపులకు వెళ్లేలా చేస్తున్నారని ఇలా వైన్ షాప్ యజమానులు తమ లాభాల కోసం బెల్ట్ షాపుల నిర్వాహకులను ప్రోత్సహిస్తున్నారని, ఇంతకుముందు ఒక్కో గ్రామంలో 5 నుండి 10 వరకు ఉన్న బెల్టు షాపులను అలాగే కొనసాగిస్తూ పైకి మాత్రం బెల్ట్ షాపులకు మద్యం అమ్మటం లేదంటూ వైన్ షాప్ యజమానులు నమ్మబల్కుతున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు. మండలవ్యాప్తంగా ఎక్సైజ్ శాఖ అధికారులు విస్తృతంగా దాడులు నిర్వహించి గ్రామాల్లో బెల్ట్ షాపులను నిలువరించి అల్లర్లు జరగకుండా చూడాలని ప్రజలు కోరుకుంటున్నారు.

వివరణ: ఈ విషయంపై ఎక్సైజ్‌అధికారులను ఫోన్‌లో సంప్రదించగా అదుబాటులోకి రాలేదు.



సందీప్ మృతి బాధాకరం

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు మేకన బోయిన శేఖర్, సైదమ్మల కుమారుడు మేకన బోయిన సందీప్ అనారోగ్యంతో మృతి చెందటం అత్యంత బాధాకరమని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మి అన్నారు. ఆదివారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాయినిగూడెంలో జరిగిన మేకన బోయిన సందీప్ దశదినకర్మకు హాజరై చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ మేకన బోయినశేఖర్, సైదమ్మ సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యునిగా పనిచేస్తూ ప్రజా సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నారని అన్నారు. 30 సంవత్సరాల వయసు వచ్చిన కుమారుడు ప్రయోజకుడు అయ్యే దశలో అనారోగ్యంతో మృతి చెందటం బాధాకరమని ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరారు. సందీప్ మరణం ఎంతో కలచి వేసిందని మృతుని కుటుంబంతో తమకు ఎన్నో సంవత్సరాల నుండి అనుబంధం ఉందన్నారు. శేఖర్ సైదమ్మ దంపతులు ధైర్యంగా ఉండి తిరిగి ప్రజా ఉద్యమాలలో భాగస్వామ్యం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, ఐద్వా రాష్ట్ర నాయకురాలు కే ఎస్ ఆశలత, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు, చెరుకు ఏకలక్ష్మి,జిల్లా కమిటీ సభ్యులు కొప్పుల రజిత, కందగట్ల అనంత ప్రకాష్, సిఐటియు జిల్లా అధ్యక్షులుఎం.రాంబాబు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులుమర్రి నాగేశ్వరరావు, సీపీఐ(ఎం) త్రీ టౌన్ కమిటీ సభ్యులు మందడి రామ్ రెడ్డి, బోళ్ల నాగేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ముస్తాబైన శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం

నవతెలంగాణ-మోతె



గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ కంఠమహేశ్వర స్వామి సూరమాంబ దేవాలయము దాతల గౌడ కులస్తుల సహకారంతో నిర్మించారు. ఈ ఆలయం ఈనెల 29 నుండి పండగ జరుపుకోవడానికి ముస్తాబు చేశారు. మోతే మండల పరిధిలోని రాఘవపురం ఎక్స్ రోడ్డు గౌడ కులస్తులు పండగ నిర్వహించుకోవడానికి సిద్ధమయ్యారు. ఈ ఆలయంపై చెక్కిన కళాత్మకమైన దేవుళ్ళ ప్రతిమలను చూసి భక్తులు పరవశితులైతున్నారు. వివరాల్లోకెళ్తే గౌడ కులానికి చెందిన తాటి వనాన్ని మాయ ఏనుగులు వచ్చి దహింప చూస్తుండగా గౌడ కులస్తుడైన కౌండిన్య ఋషి తాటివనాన్ని రక్షించుకోవడానికి శంకరుని ప్రార్థిస్తాడు అప్పుడు శంకరుడు ఆయనకు ప్రత్యక్షమై తన కంఠమందున చమట బిందువు తీసి అక్కడ ఉన్న బండానికికొడతాడు ఆ సమయంలో ఆ బాండాములో తాటి వనములో కంఠమహేశ్వర స్వామి జన్మిస్తాడు. శంకరుని కంఠము నుండి వచ్చిన చెమట వలన పుట్టినాడు అందుకే కంఠమహేశ్వర స్వామి అని పేరు. కంఠమహేశ్వర స్వామి తోట పుట్టింది కలకోడి పుంజు కౌడిన్య మహర్షికి భార్యలేదు విష్ణు ఈశ్వర బ్రహ్మ ప్రసాదించిన పండ్ల రసం నుండి సురమాంబతోపాటు ఐదు కుమారులు పుడతారు. వారి పేర్లు ఆది గౌడు అమర గౌడు వేద గౌడ్ విప్రా గౌడు పుంగమగౌడు పుడతారు కంఠమహేశ్వర స్వామికి సూరమాంబకు వివాహము చేస్తారు కంఠమహేశ్వర స్వామి పట్టణం పేరు కాశి గౌడ కులస్తులను అమ్మాయి సురమాంబ గోత్రము కౌడిన్య కంఠమహేశ్వర స్వామి గోత్రం శివనామ వనము ఎల్లమ్మ మైసమ్మ తాటి వనములో శక్తులు అంటారు అందుకే వీరికి గౌడ కులస్తులు బలిహరణ చేస్తారు అంటారు ఈనెల 29 నుండి మొదలై 31 వ తారీకు వరకు పండగ నిర్వహిస్తున్నట్లు గౌడ పెద్దలు పేర్కొంటున్నారు.

రేపాలలో కేఎల్ శత జయంతి వేడుకలు



నవతెలంగాణ-మునగాల

రేపాల గ్రామ వెలుగు నాట్యమండలి వ్యవస్థాపకులు కోదాటి లక్ష్మీ నరసింహారావు శత జయంతి వేడు కలను సోమవారం రేపాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యక్రమ ముఖ్య అతిథి పందిరి పుల్లారెడ్డి కెఎల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివా ళులర్పించి మాట్లాడారు. వానాకాలం చదువులు చదివిన వారిని ఎంతో శ్రమ తో కళాకారులుగా తయారుచేసిన గొ ప్ప రచయిత నటుడు కేఎల్ రావని కొనియాడారు. ఆయన తెలంగాణ తొ లి మాండలిక రచయిత చెప్పారు. ఆ యన నాటకాలపై పరిశోధన చేసి డాక్ట ర్ కే రాజేశ్వరి పీహెచ్డీ పట్టా పొందార న్నారు.నాటి గ్రామ వెలుగు నాట్యమండలి కళాకారులు రవీంద్ర భారతిలోను పలు రాష్ట్రాల్లో ఎన్నో నాటక పోటీలలో పాల్గొని ఉత్తమ కళాకారులుగా ప్రశంసలందుకున్నారని తెలిపారు. రాష్ట్రంలో మారుమూల గ్రామమైన రేపాలకు మంచి గుర్తింపు తెచ్చారని చెప్పారు.అలాంటి కళాకారులను స్మరించుకో వటం తమ అదృష్టంగా బావిస్తున్నామ న్నారు.అంతకు ముందు రేపాల లక్ష్మీ నర్సింహాస్వామి దేవస్థాన కమిటీ మా జీ చైర్మన్ గడ్డం గోవర్ధన్ రెడ్డి కళాకారుల వారసులను శాలువాతో సత్కరించి మెమొంటోలను అందించారు.ఈకార్య క్రమంలో నిర్వాహకులు గవిని ఆంజనే యులు, శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవ స్థానం చైర్మన్ సారిక చినరామయ్య, నీలకంఠం రమేష్, బెజవాడ సీతారాములు, మాచర్ల రామయ్య, అక్కిరాజు గోపా లకృష్ణరావు, కందిబండ మోహన్‌రావు, కందిబండ ఉపేందర్, పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యం

నవతెలంగాణ-నూతనకల్



రాష్ట్రంలో కాంగ్రెస్‌తోనే సంక్షేమ పథకాల అమలు సాధ్యమని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత కాంగ్రెస్‌దేనని ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు తోనుకునూరు సైదులు గౌడ్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్య మంత్రిగా రేవంత్ రెడ్డి పాలనచే పట్టిన 100 రోజుల్లోనే ఎన్నికల ముందు ఇచ్చిన 6 గ్యారంటీలలో 5 గ్యారెంటీలను అమలుచేశరని అన్నారు. నూతనంగా గృహ నిర్మాణం చేపట్టే వారికి ఎటువంటి ప్రభుత్వ అధికారుల అనుమతులు లేకుండా అవసరానికి సరిపడా ఇసుకను సమీప ప్రాంతంలోని వాగులు నుండి తీసుకు వెళ్లడానికి రాష్ట్ర ప్రభుత్వం కలెక్టర్లకు ఆదేశించడం అభినందనీయమని అన్నారు. గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులే ఇసుక దందా చేసిన రోజులలో సామాన్య ప్రజలు పడిన ఇబ్బందులను గుర్తించి ప్రభుత్వం ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుకను రవాణా చేయడానికి అనుమతి ఇవ్వడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.



ఘనంగా గంగమ్మ తల్లి జాతర

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని దిర్శించర్ల గ్రామంలో గంగమ్మ జాతర కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. యాదవుల ఆరాధ్య దైవమైన గంగమ్మ తల్లికి యాదవ మహిళలు గంపల్లో బోనం ఎత్తుకొని, బేరి చప్పుళ్ల మధ్య, మేళ తాళాలతో బోనం సమర్పించి, మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోదాల వెంకట సైదులు, పెద్ద గొల్ల వగిడి వెంకటేశ్వర్లు యాదవ సంఘం అధ్యక్షులు రావణబోయిన గురువయ్య, ఉపాధ్యక్షులు చెన్నబోయిన నాగయ్య, కార్యదర్శి మోదాల శ్రీను, మల్లయ్య, చెన్నబోయిన రాజు ,చింతలచెరువు వెంకన్న, మెండే సైదులు, గ్రామంలోని పెద్దలు, యాదవులు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా తిరుపతమ్మ కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ-నేరేడుచర్ల



మండలంలోని దాచారం గ్రామంలో సోమవారం శ్రీ గోపయ్య సమేత శ్రీ తిరుపతమ్మ అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా, వేదమంత్రాలతో, మేళతాళాలతో నిర్వహించారు, వేద పండితులు కొంకపాక రాధాకృష్ణమూర్తి, కిషోర్ శర్మల ఆధ్వర్యంలో కల్యాణ మహోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా మంగళ, సుప్రభాత, విఘ్నేశ్వర పూజ, నూతన వస్త్రాలంకరణ, శాంతి కళ్యాణం నీరాజన మంత్రపుష్పములు, తీర్థ ప్రసాద వినియోగాలను నిర్వహించారు, అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో వీధి వీధిన అమ్మవారి ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు.

అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-కోదాడరూరల్



అయ్యప్ప స్వామి పుట్టినరోజు వేడుకల్లో భాగంగా సోమవారం పట్టణంలో పలుచోట్ల దాతలు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ సర్పంచ్ ఎర్నేని వెంకటరత్నం బాబు పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా అఖిలభారత అయ్యప్ప స్వామి దీక్షా ప్రసార సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, వార్డు కౌన్సిలర్ కోళ్ల కోటిరెడ్డి ప్రారంభించారు. అదేవిధంగా పట్టణంలోని కూరగాయల మార్కెట్ ఎదురుగా మణికంఠ స్టోర్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్పర్సన్ సామినేని ప్రమీల రమేష్, టౌన్ ఎస్ఐ శ్రీకాంత్‌గౌడ్ అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అన్న పానీయాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యదర్శి చల్లా రామ్మూర్తి, ఉపాధ్యక్షులు బొలిశెట్టి కృష్ణయ్య, మణికంఠ స్టోర్స్ ప్రొప్రైటర్ అర్వపల్లి మనీ నాగేందర్, అర్వపల్లి సత్యనారాయణ, నాగరాజు, తూముల శివప్రసాద్, పలువురు డైరెక్టర్లు, గురుస్వాములు భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ చెన్నకేశవ స్వామి కల్యాణం

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్



మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో 120 వార్షిక అధ్యయన బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం రాత్రి శ్రీదేవిభూదేవి సమేత శ్రీ చెన్నకేశవ స్వామి కల్యాణం కమనీయంగా నిర్వహించారు. ముందుగా ఎదుర్కోలు నిర్వహించి బొడ్రాయి చౌరస్తాలో కళ్యాణ మండపానికి స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను ఊరేగింపుగా తీసుకొచ్చారు. కేరళా సాంప్రదాయ రీతిలో బేరి చప్పుళ్లు, మహిళల కోలాటాలు, డీజే పాటలతో వైభవంగా వేడుకలు జరుపుకున్నారు. కళ్యాణం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆదివారం దేవాలయంలో హెూమం, నిత్య పూర్ణాహుతి, బలిహరణ నిర్వహించిన అనంతరం అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజబాబు రెడ్డి, వంశపారంపర్య ధర్మకర్త ఉమ్మెంతల ఆహ్లాదరావు, ఉమ్మెంతల హరిప్రసాదరావు, అర్చకులు మరింగంటి వరదాచార్యులు ముడుంబై రఘువరన్ ఆచార్యులు, దరూరి రాఘవాచార్యులు, గోమఠం రాఘవాచార్యులు, డైరెక్టర్లు చెరుకుపల్లి కృష్ణయ్య, మంగపండ్ల మల్లికార్జున్, కుమ్మరికుంట్ల జానయ్య, చెరుకుపల్లి సైదమ్మ గంపల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా వ్యాప్తంగా ఘనంగా హోలీ వేడుకలు



నవతెలంగాణ-సూర్యాపేట

జిల్లా కేంద్రంలో సోమవారం హెూలీ పండుగను ప్రతి ఒక్కరు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆయ వార్డుల్లో నిర్వహించిన హెూలీ వేడుకల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొని పట్టణ ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ వెంకట్రావు స్థానిక యస్సి హాస్టల్ లో విద్యార్థుల మధ్య హెూలీ వేడుకలు జరుపుకున్నారు. అదేవిధంగా టూరిజం శాఖ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నివాసం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు రమేష్ రెడ్డికి రంగులు పూసి శుభాకాంక్షలు తెలిపారు. ఇంకా మున్సిపల్ చైర్‌పర్సన్ పేరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ 9వ వార్డులో,ఏ.ఎస్.పి నాగభూషణం, డిఎస్పీ రవి, సిఐ రాజశేఖర్‌లతో పాటు పోలీసులు హెూలీ వేడుకల్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ హెూలీ సంబరాలను ప్రజలంతా ఆనందంగా నిర్వహించుకోవడం అభినందనీమన్నారు. రసాయానిక రంగులతో కాకుండా కృతిమ రంగులతో జరుపుకోవాలని అదే ఆరోగ్యానికి మంచిదని పేర్కొన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

అర్వపల్లి:మండల కేంద్రంలో, మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో హోలీ వేడుకలను పిల్లలు పెద్దలు మహిళలు ఇలా ప్రతి ఒక్కరూ రంగులతో ఆనందోత్సాహాల నడుమ హోలీ సంబరాలను జరుపుకున్నారు. పండుగ సందర్భంగా ఎంపీపీ మన్న రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్, జడ్పిటిసి దావుల వీర ప్రసాద్ యాదవ్ గ్రామ ప్రజలకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

చిలుకూరు: మతాలకు, కులాలకు అతీతంగా హోలీ సంబరాలను సోమవారం మండలంలోని 17 గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఎంతో ఆప్యాయతంగా ప్రేమను రాగాలుగా ఐదు సంవత్సరాల పిల్లల నుండి 45 సంవత్సరాల వయసు వరకు ఉన్న పురుషులు మహిళలు రంగులు పూసుకుని డ్యాన్సులు వేస్తూ ఘనంగా నిర్వహించారు.

మఠంపల్లి:మండలంలో ప్రతి గ్రామంలో హోలీ సంబరాలను ఉత్సాహపూర్వకంగా జరుపుకున్నారు. చిన్నపిల్లల నుండి పెద్దవాళ్ల వరకు హెూలీ శుభాకాంక్షలు తెలుపుకుంటూ రంగులు పూసుకుని ఆనందంగా గడిపారు.

కోదాడరూరల్: సహజమైన రంగులతో హెూలీ పండుగ పట్టణ పరిధిలోని కొమరబండ గ్రామ శివారులోని తేజ విద్యాలయ విద్యార్థులు సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హుజూర్నగర్:పట్టణంలోని ప్రజలు మంగళవారం వివిధ ప్రాంతాలలో ఆనందోత్సవాలతో హెూలీ వేడుకలు రంగులు చల్లుకొని నిర్వహించుకున్నారు అదేవిధంగా పట్టణంలోని వివిధ ప్రాంతాలలో ఉన్న జర్నలిస్టులు అందరూ కూడా హెూలీ వేడుకల్లో పాల్గొని రంగులు చల్లుకొని వేడుకను నిర్వహించారు.

నూతనకల్:మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని అన్ని గ్రామాలలో, కుల,మత రాజకీయాలకతీతంగా హెూలీ సంబరాలను సోమవారం ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా బంధుమిత్రులను కలిసి రంగులను పోసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. హెూలీ శుభాకాంక్షలు తెలిపిన వారిలో తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి పిఏసిఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ వివిధ గ్రామాల ఎంపీటీసీలు పన్నాల రమ మల్లారెడ్డి గార్డుల రజిత లింగరాజు, జక్కి పరమేష్ సురకంటి జానమ్మ వివిధ పార్టీల నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు ఉన్నారు.



తిరుమలగిరి: హోలీ పండుగను పురస్కరించుకుని సోమవారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజా నాయకులు మరియు యాదవ సంఘం ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాలలో హెూలీ పండుగ సంబరాలు ఘనంగా జరిపారు. దీనిలో భాగంగా సూర్యాపేట జిల్లా వైద్యాధికారి కోట చలం ఒక సామాన్య మానవునిల పండుగ సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలియపరుస్తూ హెూలీ అంటే మనలో ఉన్న చెడు గుణాలు దహనం చేయటం అంటే రాగము, ద్వేషము, మోహము ఈ మూడింటిని మన మనసులో నుంచి తీసేసి అందరం సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో జీవితాంతం ఉండాలని కోరుతున్న అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా నాయకులు బత్తుల శ్రీనివాస్, సంకేపల్లి కొండల్ రెడ్డి,సోమేశ్, సుధీర్ రెడ్డి, గిలకత్తుల రాము, అబ్బాస్, యాదవ సంఘం నాయకులు గాదరబోయిన లింగయ్య,నగేష్, పయ్యావుల వెంకన్న, చిలకల లింగయ్య, పనికర యాదగిరి, భేతు సోమయ్య, వేల్పుల లింగయ్య తదితర యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.



ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-మోత్కూర్

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మోత్కూర్ 1991-92 బ్యాచ్ విద్యార్థులు తమ మిత్రుడు అనాజీపురం గ్రామానికి చెందిన ఐల నర్సయ్య అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని తెలుసుకుని మిత్రుని పరామర్శించి సహచర విద్యార్థినీ విద్యార్థులు స్వచ్ఛందంగా ఇచ్చిన రూ.50 వేలను మిత్రుడికి అందజేశారు. గ్రామీణ కబడ్డీ క్రీడాకారునిగా జిల్లాస్థాయిలో ఎంతో పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్న మిత్రుడు ఐల నర్సయ్య త్వరగా కోలుకోవాలని అభిప్రాయపడ్డారు ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రతినిధులు అభినయ శ్రీనివాస్,బత్తిని రామకృష్ణ,గూడ గణేష్,ఆవుల వెంకటేశ్వర్లు, ముత్తినేని తిరుమలేష్, గుండెగోని రామచంద్రు,నో ముల వెంకన్న,గనగాని నరసింహ,చల్లా వెంకట్ రెడ్డి,గుజ్జ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డి వాము దగ్ధం

నవతెలంగాణ-మోత్కూర్



మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు పన్నాల శ్రీనివాస్ రెడ్డి తన వ్యవసాయ బావి వద్ద గడ్డి వాము దగ్ధం కావడంతో స్పందించిన ఫైర్ ఇంజన్ అధికారులు వెంటనే వచ్చి మంటలు ఆర్పి వేశారు. ఈ సందర్భంగా పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మాట్లాడుతూ తన బావి వద్ద గుర్తు తెలియని వ్యక్తులు బాధ్యతా లేకుండా సిగరెట్ తాగి కంచపై వేయడంతో గడ్డివాము దగ్ధమైందని పక్కకే ఉన్న కోళ్ల ఫామ్, కోతకు వచ్చిన వరి చేనులో నిప్పు పడుంటే కొన్ని ఎకరాల పంట కాలిపోయేదని సకాలంలో ఫైర్ ఇంజన్ రావడం వల్ల నష్టాన్ని నివారించగలిగామని అన్నారు. దయచేసి ఎండాకాలంలోఎవరు కూడా నిప్పు పట్ల అశ్రద్ధ వహించకుండాజాగ్రత్త వహించాలని కోరారు.

అభ్యర్థి ఎంపికలో కాంగ్రెస్ వెనుకంజ

- ఆచితూచి అడుగులేస్తున్న కాంగ్రెస్ అధిష్టానం
- టికెట్‌కోసం కోమటిరెడ్డి బ్రదర్స్‌వి రహస్య మంతనాలంటూ గుసగుసలు !



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎంపికలో కాంగ్రెస్ వెనుకంజలో ఉంది. అయితే అభ్యర్థి ఎంపికలో ఆచితూచి అడుగులేస్తున్నట్టు తెలుస్తోంది. గత రెండు పర్యాయాలు భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కోమటిరెడ్డి బ్రదర్స్ జోక్యం వల్లనే అభ్యర్థి ఎంపికలో ఆలస్యం జరుగుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. పైకి బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి ఇవ్వాలంటూనే తమ కుటుంబ సభ్యుల పేర్లను ఖరారు చేయాలని అధిష్టానం వద్ద లోలోపల ఒత్తిడి చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం 2007లో చేపట్టిన పునర్విభజనలో భాగంగా ఏర్పడింది. ఈ నియోజకవర్గం పరిధిలో ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు ఉన్నాయి. రంగారెడ్డి, నల్లగొండ, వరంగల్, జిల్లాలకు చెందిన ఇబ్రహీంపట్నం, మునుగోడు, భువనగిరి, నకిరేకల్, తుంగతుర్తి, ఆలేరు, జనగాం ఏడు శాసనసభ నియోజక వర్గాలు ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా నుంచి ఇబ్రహీంపట్నం శాసనసభ నియోజకవర్గం, వరంగల్ జిల్లా నుంచి జనగామ శాసనసభ నియోజకవర్గం ఉన్నాయి. గతంలో మిర్యాలగూడ లోక్‌సభ నియోజకవర్గంలోని తుంగతుర్తి, నకిరేకల్, మునుగోడు, భువనగిరి, ఆలేరు శాసనసభ నియోజకవర్గాలు ఉన్నాయి.

భువనగిరి లోక్‌సభ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి నాలుగవసారి ఎన్నికలు జరగబోతున్నాయి. 2009లో జరిగిన 15వ లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి విజయం సాధించారు. 2014లో జరిగిన 16వ లోక్‌సభ ఎన్నికల్లో టీఆర్ఎస్ నుంచి బూర నర్సయ్య గౌడ్ గెలుపొందారు. 2019లో కాంగ్రెస్ నుంచి కోమటిరెడ్డి వెంకటరెడ్డి గెలుపొందారు. నిత్యం ప్రజా ఉద్యమాలు చేపడుతూ ప్రజలతో మమేకమై పని చేస్తున్న సీపీఐ(ఎం) 2009లో టీడీపీ బలపరిచిన సీపీఐ(ఎం) అభ్యర్థి నోముల నర్సింహయ్య బరిలోకి దింపి ద్వితీయ స్థానంలో ఓట్లు సాధించింది. 2024 మే నెలలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సిపిఐ(ఎం) ప్రస్తుత యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్‌ను అభ్యర్థిగా ప్రకటించి స్వతంత్రంగా బరిలోకి దింపింది. 2019 ఎన్నికల్లో సిపిఐ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు బరిలోకి దింపింది. బీజేపీ తరఫున ఈ ఎన్నికల్లో బీసీ(గౌడ) సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ పోటీ చేయనున్నట్లు ఆ పార్టీ అభ్యర్థిని ఖరారు చేసింది. బీఆర్ఎస్ సైతం బీసీ(యాదవ) సామాజిక వర్గానికి చెందిన క్యామ మల్లేష్‌ను అభ్యర్థిత్వాన్ని ఖరారు చేసింది. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిని ఖరారు చేయడంలో అలసత్వం వహిస్తుంది. బీసీ సామాజిక వర్గానికి చెందిన వారికి ఇవ్వాళ రెడ్డి సామాజిక వర్గాని చెందిన వారికి ఇవ్వాళ అనేదానిపై తర్జనభర్జన చేస్తున్నట్లు తెలుస్తోంది. గత రెండు పర్యాయాలు ఈ నియోజకవర్గం నుంచి ఎంపీలుగా గెలుపొందిన కోమటిరెడ్డి బ్రదర్స్ ఓవైపు బీసీ సామాజిక వర్గానికి చెందినవారికి టికెట్ ఇవ్వాలంటూనే తమ కుటుంబ సభ్యుల పేర్లను అధిష్టానం ముందు ఉంచినట్లు చర్చ జరుగుతోంది. అభ్యర్థి పేరు ఖరారు చేయడంలో కాంగ్రెస్ వెనుకబడిందని చర్చ మాత్రం జోరు అందుకుంది. 2009లో కాంగ్రెస్ నుంచి కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, టిడిపి బలపరిచిన సిపిఐ(ఎం) నుంచి పోటీ చేసిన నోముల నర్సహయ్యపై కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి 12.41 శాతం ఓట్ల తేడాతో విజయం సాధించారు.

2014లో టిఆర్ఎస్ నుంచి పోటీ చేసిన బూర నర్సయ్య గౌడ్ కాంగ్రెస్‌కు చెందిన సిట్టింగ్ ఎంపీ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పై 30,494 ఓట్ల ఆధిక్యత సాధించి 2.82 శాతం ఓట్లతో గెలుపొందారు.

2019 ఎన్నికల్లో కాంగ్రెస్‌కు చెందిన కోమటిరెడ్డి వెంకటరెడ్డికి 5,32,795 ఓట్లు రాగా బీఆర్ఎస్‌కు చెందిన అప్పటి సిట్టింగ్ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ కు 5,27,576 ఓట్లు పోలయ్యాయి. కోమటిరెడ్డి వెంకటరెడ్డి బూర నర్సయ్య గౌడ్ పై 4,710 స్వల్ప మెజార్టీతో విజయం సాధించారు.

భువనగిరి పార్లమెంటు నుంచి విజయం సాధించిన అభ్యర్థులు వేరే

సం..	గెలుపొందిన అభ్యర్థులు		సాధించిన ఓట్లు
2009	కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి	(కాంగ్రెస్)	5,04193
2014	బూర నర్సయ్య గౌడ్	(టిఆర్ఎస్)	5,04,103
2019	కోమటిరెడ్డి వెంకటరెడ్డి.	(కాంగ్రెస్)	5,32,795



రామలింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ-మోత్కూర్

మోత్కూర్ మున్సిపల్ పరిధిలో శ్రీరామలింగేశ్వర స్వామి, బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం శ్రీ రామలింగేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం అర్చకుల వేదమంత్రాల మధ్య అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో స్వామివారికి నూతన పట్టు వస్త్రాలు తలంబ్రాలు స్వామి వారికి సమర్పించారు. వేద పండితుల మంత్రోచ్ఛరణాలతో శాస్త్రోక్తంగా రామలింగేశ్వర స్వామి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి హాజరై ఆలయానికి 50వేల రూపాయలను అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ గుర్రం కవిత లక్ష్మి నరసింహారెడ్డి, మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి కొరకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మెన్ గుండగోని రామచంద్రు గౌడ్,కాంగ్రెస్ నాయకులు పైళ్ల సోమిరెడ్డి, అవిశెట్టి అవిలుమల్లు,పర్రే పాటి యుగేందర్, మెంట నాగేష్, కోమటి జనార్ధన్, ఆలయ అర్చకులు పారునంది వెంకటరమణ శర్మ రాజాలింగం, లక్ష్మణామూర్తి, హరి, నవీన్ శర్మ, తదితరులు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



బుడిగె పెంటయ్య జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-రాజాపేట

మండలంలోని రఘునాథపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, రైతు విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆయనకు అన్ని పార్టీల నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య ప్రత్యేకంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పూలమాలలు, శాలువాలతో సత్కరించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, రఘునాథపురం గ్రామస్తులు, మండలంలోని పెంటయ్య గౌడ్ అభిమానులు ఆప్తులు పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు.

నోటు పుస్తకాలు అందజేత..

బుడిగే పెంటయ్య గౌడ్ జన్మదినం సందర్భంగా వచ్చే విద్యా సంవత్సరానికి ప్రతి విద్యార్థికి నోటు పుస్తకాలు ఉచితంగా పంపిణీ చేయాలనే లక్ష్యంగా వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం అయన తరపున రూ.5 వేల విలువ గల నోటు పుస్తకాలు సంఘానికి అందజేశారు. ఇలా అందరి నుండి సేకరించిన పుస్తకాలు వచ్చే విద్యా సంవత్సరానికి స్కూల్లో విద్యార్థులందరికీ అందజేయడం జరుగుతుందని వివేకానంద యూత్ అధ్యక్షులు బల్ల యాదేశ్ తెలిపారు. వారికి వివేకానంద యువజన సంఘం తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. బుడిగే పెంటయ్య గౌడ్ ఇలాంటి జన్మదిన వేడుకలు ఎన్నో జరుపుకోవాలని మరియు ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేయాలని వివేకానంద యువజన సంఘం తరపున అయన కోరుకుంటున్నారు.

పూర్వపు జడ్జి మణికంఠ మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పూర్వపు జ్యుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్గా విధులు నిర్వహించిన ఏ మణికంఠ ఆదివారం హైదరాబాదులో ఆకస్మిక మృతి పట్ల ఆలేరు బార్అసోసియేషన్ అధ్యక్షులు జూకంటి రవీందర్ తన ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు. ఆలేరు కోర్టు జూనియర్ సివిల్ జడ్జిగా విధులు నిర్వహిస్తూ సేవలందించారు. బదిలీలో భాగంగా నాంపల్లి ఎక్సైజ్ కోర్టుకు బదిలీ అయ్యారు. ఆలేరు మెజిస్ట్రేట్గా, అనతి కాలంలోనే ఎంతోమంది ప్రజల అభిమానాన్ని చురగొన్నారని పలువురు గుర్తు చేసుకున్నారు. మణికంఠ కుటుంబానికి సానుభూతి, సంతాపం తెలిపిన వారిలో పలువురు న్యాయవాదులు, పట్టణ ప్రముఖులు ఉన్నారు.

నేడు భువనగిరికి తమ్మినేని రాక

నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం సీపీఐ(ఎం) నాయకుల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం పట్టణంలోని ఏఆర్ గార్డెన్‌లో నిర్వహించనున్న సందర్భంగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం హాజరుకానున్నారు. వీరితోపాటు, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్ వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి, భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ హాజరుకానున్నారు.



ఘనంగా స్వామివారి కల్యాణ మహోత్సవం

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

లక్ష్మీనారాయణస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం లక్ష్మీనారాయణ స్వామి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు దేవాలయ కమిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. స్వామివారి కల్యాణ మహోత్సవానికి భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి కిరణ్ జ్యోతి స్వామివారికి పట్టు వస్త్రాలు మంగళసూత్రమ తలంబ్రాలు సమర్పించనున్నారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని తిలకరించారులక్ష్మీనారాయణ స్వామి దేవాలయం చైర్మన్ అంకం వినోద్ ధర్మకర్తలు మహేష్ సుధీర్ కుమార్ వేషాల మురళి కూరపాటి బాబు సకినాలయ నాగయ్య గునిగంటి సుభాష్ పెద్దల ముత్యాలు సైదగాని రాములు భక్తుల బాలాజీ పొన్నముని కావ్య వంగూరి బాలకృష్ణ ముత్యాలు వెంకటేశం శివకుమార్ కుమార్ శీను శ్రీకాంత్ జిలకర శ్రీకాంత్ బోడ సత్యనారాయణ కర్నాటి గణేష్ చీరాల శ్రీకాంత్ కోట మహేందర్ రెడ్డి చేరాల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

'ఎర్ర మందారం దుంపల మల్లారెడ్డి'

నేడు దుంపల మల్లారెడ్డి 18వ వర్ధంతి

నవతెలంగాణ-భువనగిరి

తెలంగాణ ప్రజలు నిజాం నిరంకుశ పాలన కింద నలుగుతున్న కాలమది. జమీందారుల జాగీర్దార్ల దొరల జబర్దస్తీకి అంతులేకుండా పోయిన నాటి కాలం. యాదగిరిగుట్ట కాచారం గ్రామంలో పుట్టిన దుంపల మల్లారెడ్డి. ప్రజలు పడుతున్న బాధలు చూడలేక తన పటేల్ ఉద్యోగానికి రాజీనామా చేసి ఎర్రజెండా భుజాన పెట్టుకొని ప్రజల పక్షాన పోరాడిన వ్యక్తి దుంపల మల్లారెడ్డి..1943లో విజయవాడలో నిర్వహించిన కిసాన్ సభకు హాజరై తెలంగాణ ప్రజల్లో రాజకీయ చైతన్యాన్ని కలిగించడానికి కృషి చేశారు. 1944 రావి నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన 11 ఆంధ్ర మహాసభలో చురుకైన ఉద్యమ కార్యకర్తగా పనిచేశారు. ఆంధ్ర మహాసభలోనే మితవాద వర్గంగా అతివాద వర్గంగా రెండుగా చీలిపోయింది. అతివాద వర్గానికి రావి నారాయణరెడ్డి అధ్యక్షుడు అయ్యారు. క్రూరమైన దుర విసునూరి రామచంద్రారెడ్డి ప్రజల్ని చాలా భయంకరంగా హింసించేవాడు. ఆయన ఇంటి ముందున్న గంట మోగితే చాలు జనం అంతా కూలికి వెళ్ళవలసిందే ఈయన తల్లి గారిది కడివండి ఆమె అక్కడ దొరసాని వారి దురతరానికి అడ్డు ఉండేది కాదు. ప్రజల బతుకులు దినదినంగా దండంగా ఉండేటివి. ఈ కారణంగా ఆరుట్ల రామచంద్రారెడ్డి నాయకత్వంలో ఈ ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమం చాలా బలంగా కేంద్రీకృతమై అనేక సాధకబాధకాలకు లోనువుతూ దొరతనము దౌర్జన్యాలను అడ్డుకో సాగింది. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం "ఈ పోరాటంలో దళ నాయకుడిగా ఆలేరు, భువనగిరి, ప్రాంత ఉద్యమానికి వన్నె తెచ్చి ఆదర్శ జీవితాన్ని గడపిన అమజీవి కామ్రేడ్ దుంపల మల్లారెడ్డి. బాంచాన్ నీ కాల్మొక్తి దొర "అనే పేదొడి చేతికి బందుకును అందించి నిజాం నిరంకుశ దోపిడి శక్తులను మట్టి కరిపించిన మహత్తర పోరాటనికే "వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం పాల్గొన్నారు .ప్రజల పక్షాన పోరాడినందుకు కుటుంబానికి దూరంగా బంధువుకు ఎత్తి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారు. అదేవిధంగా జైలు జీవితాన్ని పడమే కాదు. సొంత కూతురును వదులుకోవలసిన పరిస్థితులు ఉండి ఎన్నో బాధలు పడ్డ ప్రజల కోసం వాటిని ధైర్యంగా ఎదుర్కొన్నారు. ఆలేరు, భువనగిరి ప్రాంతంలో తన చివరి శ్వాస వరకు సిపిఎంలో ఉండి ప్రజా ఉద్యమాలలో పాల్గొన్నారు. భువనగిరి డివిజన్ సిపిఎం కార్యదర్శిగా పనిచేసే నాటినేటి యువతకు అందుబాటులో ఉండేవారు. సాధారణమైన జీవితం గడిపేవారు. పార్టీ ఇచ్చిన ప్రతి బాధ్యతను సక్రమంగా నిర్వర్తించడమే కాకుండా ఎదుటి వాళ్లు పొరపాటు చేయకుండా దిశా దశ చూపెట్టేవారు. అమరజీ వి దుప్పల మల్లారెడ్డి స్మారకర్థం యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరిలో సుందరయ్య భవన్ అనుకుని దుంపల మల్లారెడ్డి స్మారక భవనాన్ని నిర్మించారు. ప్రజల కోసం పని చేసే సిపిఎం ప్రజా సంఘాలు పనులు నిర్వహించడానికి , సమావేశాలకు ఆ భవనం కేంద్రం అయ్యింది.



నేడు (26 మార్చ్ 2024) దుంపల మల్లారెడ్డి వర్ధంతి

అలాంటి వీర తెలంగాణ సాయుధ రైతాంగ విప్లవ పోరాట యోధుడు అమరజీవి దుంపల మల్లారెడ్డి 18 వర్ధంతి 26 మార్చ్ 2024 రాత్రి 7 గంటలకు యాదగిరిగుట్ట మండలం కాచారం స్వగ్రామంలో సంస్మరణ, బహిరంగ సభ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహించనున్నారు. మండల కార్యదర్శి బబ్బురి పోశెట్టి అధ్యక్షతన నిర్వహించే స్మారక సభకు సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగా నరసింహులు హాజరుకానున్నారు.

అంబరాన్నంటిన హోలీ సంబరాలు


భువనగిరిలో..

నవతెలంగాణ-భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లాలో హెూలీ సంబరాలు సోమవారం అంబరాని అంటినాయి. సిపిఎం భువనగిరి నియోజకవర్గ అభ్యర్థి ఎండి జహంగీర్, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ, ఇంటికి వెళ్లి సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరు మల్లేశం, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వనం రాజు డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశు నాయకులు ఎండి సలీం, లావుడియా రాజు రంగులు చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలోని ప్రిన్స్ కార్నర్ చౌరస్తా వద్ద సామూహిక హెూలీ సంబరాలు జరుపుకున్నారు. ఆర్బి నగర్ లో పిసిసి డెలిగేట్ సభ్యుడు తంగళ్ళపల్లి రవికుమార్ ఆధ్వర్యంలో రంగులు జల్లుతూ పెద్ద ఎత్తున హెూలీ నిర్వహించుకున్నారు. మేడారం వెళ్లిన భక్తులు యాదాద్రి భువనగిరి జిల్లాలోని ప్రజలు పౌర్ణమి పురస్కరించుకుని పెద్ద ఎత్తున మేడారం వెళ్లి సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్నారు సుమారు 200 వాహనాలలో అమ్మవారిని దర్శించుకోవడానికి వెళ్లారు.


తుర్కపల్లి..


భువనగిరిలో..

గిరిజనులతో నృత్యం చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఎమ్మెల్యే

హెూలీ పురస్కరించుకొని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆలేరు నియోజకవర్గం లోని తుర్కపల్లి ఇతర ప్రాంతాలలో గిరిజన్ల తో కలిసి వారి సాంప్రదాయ నృత్యం చేశారు అతనిపై రంగులు చల్లి శుభాకాంక్షలు తెలిపారు .

భువనగిరి: పట్టణంలోని 23వ వార్డులో అరుంధతి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెూలీ పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన సంబరాలలో స్థానిక కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ పాల్గొని యూత్ సభ్యులందరూ ఒక్కరికి ఒకరు రంగులు చల్లుకుంటూ హెూలీ పండుగ ఉత్సాహాలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. ఈసందర్భంగా కౌన్సిలర్ పడిగెల రేణుక ప్రదీప్ మాట్లాడుతూ... ఈ హెూలీ పండుగ పేద ప్రజల జీవితాలలో సరికొత్త ఉత్సవాలు నింపాలని ఆకాంక్షిస్తూ ఈకార్యక్రమంలో కర్నాల సుదర్శన్ ఈశ్వర్ బాబు నర్సింగరావు గోపే బాబు బర్రె నరేందర్ దర్గాయి గణేష్ రాము రాజు రమేష్ బిక్షపతి లింగం పూర్ణచందర్ సాయి ప్రభాకర్ మహేందర్ మహేష్ బాబు పాల్గొన్నారు.

మోత్కూర్: మున్సిపల్ కేంద్రంలో సోమవారం హెూలీ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా ఉదయం నుంచే చిన్నారులు యువతి యువకులు మహిళలు రంగు రంగు కలర్లతో ప్రతి వీధుల్లో తిరుగుతూ చిన్న పెద్ద తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ హెూలీ శుభాకాంక్షలు తెలుపుకున్నారు హెూలీ సందర్భంగా రాత్రి కామ దహనం నిర్వహించారు. పిల్లలు పెద్దలు యువకులు ఆడుతూ పాడుతూ హెూలీ వేడుకలు జరుపుకున్నారు.


చౌటుప్పల్ రూరల్

తుర్కపల్లి : బంజారాలతో కలిసి హెూలీ వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తుర్కపల్లి మండలం గిరిజనులు బంజారాలతో కలిసి హెూలీ పండుగ సందర్భంగా వేడుకల్లో పాల్గొన్నారు.రంగులు పూసుకొని బంజారాలతో కలసి నృత్యాలు చేస్తూ గల్లీ గల్లీ తిరుగుతూ వారి బాగోగులు తెలుసుకుంటూ వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు,బంజారాలు పాల్గొన్నారు.ఈ సంధర్భంగా బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. ఆలేరు నియోజకవర్గ ప్రజలందరూ తన కుటుంబ సభ్యులేనని అన్నారు. ఆలేరు నియోజకవర్గం లోని గిరిజన సోదరులందరూ తనకు భారీ మెజార్టీ ఇచ్చి గెలిపించాలని తెలిపారు. మీరందరూ ఓట్లు వేసి దీవిస్తే ఈరోజు మీ మధ్యలో హెూలీ పండుగ ఆడుకునే అదృష్టం నాకు కలిగిందని అన్నారు, తుర్కపల్లి మండలం నాగాయపల్లి గ్రామం వెనుకబడిందని దీనికోసం మా గ్రామాన్ని అభివృద్ధి చేయమని గ్రామ యువకులు కోరగా వారందరికీ గెలవగానే అభివృద్ధి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు. పార్టీలకతీతంగా హెూలీ వేడుకల్లో పాల్గొనడం చాలా సంతోషకరమని అన్నారు, నాగయపల్లి నుండి కర్కపట్ల రోడ్డు దగ్గరుండి వేయిస్తానని తెలిపారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాగానే మహిళలకు ఉచిత ఆర్టిసి ప్రయాణం,500 కే గ్యాస్,ఉచిత విద్యుత్ పథకాలను మొదటగా అమలు పరచడం జరిగిందని తెలిపారు. ఇక మీదట తండాలు గ్రామాలు అన్ని అభివృద్ధి చేసే విధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాడు మాసం రెడ్డి మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ దానవత్ శంకర్ నాయక్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు చైతన్య మహేందర్రెడ్డి సుంకరి చే ట్ట య్య దొనికెన వెంకటేష్ సముద్రాల వెంకటేష్ మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బంజారా మహిళలు తదితరులు పాల్గొన్నారు.


మోత్కూరు..


భూదాన్ పోచంపల్లి

చౌటుప్పల్ రూరల్: మండలంలోని దండుమల్కాపురం గ్రామంలో నేతాజీ యువజన సంగం అధ్యక్షులు దేప శ్యాంసుందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం హోలీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సంఘం ఫౌండర్ చైర్మెన్ పబ్బు రాజుగౌడ్ మాజీ అధ్యక్షులు ఈడ్డుదుల ఐలయ్య యాదవ్, బుర్ర ముత్యాల గౌడ్,పబ్బు శ్రీనివాస్ గౌడ్ సంఘ సభ్యులు ఈడ్డుదల ఇంద్రసేనా యాదవ్, మల్కాజిగిరి గిరి, మీసాల దాసు,రాచర్ల ఈశ్వర్, ముదిగొండ మహేశ్, కంచర్ల మధుసూదన్, దౌడి రాజు, గుండ్ల అశోక్, దేప రాజు, బుర్ర శివకుమార్, బుర్ర విజయ్, చందుపట్ల సాయి నేత, గుండ్ల లింగస్వామి, బుర్ర శ్రీకాంత్, పెంబళ్ల శ్రీకాంత్, పక్కీరు వంశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భూదాన్ పోచంపల్లి: ఆనంద ఉత్సవాల్లో హెూలీ పండుగను ఘనంగా సోమవారం పట్టణ గ్రామ ప్రజలు రంగుల పండుగను ఆనంద ఉత్సవాల్లో జరుపుకున్నార హెూలీరే రంగు హెూలీ చమ్మకేళిల హెూలీ అంటూ రంగుల పండుగలు ఆనంద ఉత్సవాల మధ్య చిన్న పెద్ద తేడా లేకుండా జరుపుకున్నారు పల్లెపట్టణం, గల్లీవాడలలో ఈ రంగుల పండుగను ప్రజలు హెూలీ పాటలు పాడుతూ గ్రామాలలో పట్టణాల్లో చిన్నారులు కోలాలు ఆడుతూ వీధుల తిరుగుతూ హెూలీ పండుగలు వచ్చినాయి. హెూలీ మహిళలు చప్పట్లు కొడుతూ ఇంట్లో వ్యాపార వాణిజ సముదాయాలు తిరిగి హెూలీ పండుగను ఘనంగా నిర్వహించారు.

నవతెలంగాణ
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం మార్చి 26. 2024 www.navatelangana.com

రాష్ట్ర స్థాయి క్రికెట్ టోర్నమెంట్

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

పద్మశాలి యువజన సంఘం అధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు యువజన సంఘం అధ్యక్షులు గంజి యుగెందర్ ఒక ప్రకటనలో తెలిపారు. క్రికెట్ టోర్నమెంట్ ఈనెల 28 బుధవారం ప్రారంభం కానున్నట్లు తెలిపారుమొదటి బహుమతి 25000 రెండవ బహుమతి 12000 మరియు ప్రతి మ్యాచ్ కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ మ్యాన్ ఆఫ్ సిరీస్ బహుమతులు కూడా వుంటాయి అని తెలియజేశారు ఈ పోటీలలో పాల్గొనేవారు ఈనెల 27 న సాయంత్రం 6గంటలలోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని కోరారు మా యొక్కసంప్రదించవలసిన నెంబర్స్ మహేష్ 9912818556, దర్మెందర్ 9010766130, శివ శంకర్ 9494443586, సాయి తేజ 9848110059 ఈ క్రికెట్ టోర్నమెంట్ లో ఆసక్తి కలవారు పాల్గొనాలి అని కోరారు.

భువనగిరి పార్లమెంట్ స్థానం బీసీలకు కేటాయించాలి

నవతెలంగాణ-నూతనకల్

ప్రజాపాలన చేస్తున్నా కాంగ్రెస్ అధినాయకత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భు వనగిరి పార్లమెంట్ టికెట్ బీసి కేటాయించాలని యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పసుల అశోక్ యాదవ్ కాంగ్రెస్ పార్టీని డిమాండ్ చేశారు సోమవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ పార్లమెంట్ నియోజకవర్గంలో అత్యధిక జనాభా ఉన్న బీసీలకు జనాభా ప్రాతిపదికగా, టికెట్ కేటాయించి బీసీలకు న్యాయం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు బీసీ యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంటలను కాపాడుకునేందుకు అన్నదాతల తిప్పలు

- ట్యాంకర్లతో పొలాలకు నీరందిస్తున్న రైతులు
- నష్టపరిహారం అందించాలంటున్న నాయకులు



తెలంగాణ-రాజపేట

మండలంలో అన్నదాతల కష్టాలు రోజురోజుకు తీవ్రమౌతున్నాయి. నాన్ ఆయకట్టు ప్రాంతమైన ఈ మండలంలో భూగర్భ జలాలు పాతాళానికి పోవడంతో ఆరుగాలం శ్రమించి వేల రూపాయల పెట్టుబడులతో సేధ్యం చేసిన వరి పంటలు కళ్ళముందే ఎండిపోవడంతో రైతన్నల కష్టాలు, ఆవేదన, ప్రయత్నాలు వర్ణనాతీతం. పంటల బీమా పథకాన్ని సవరించి అతివృష్టి, అనావృష్టి, వడగండ్లు, జంతువులు, పక్షుల వల్ల జరిగే పంట నష్టాలకు రైతును యూనిట్ గా తీసుకొని పరిహార అందించాలని రైతులు కోరుతున్నారు. భూగర్భ జలాలు అడుగంటి గత కొన్ని సంవత్సరాలుగా లేని సాగునీటి సమస్య ఈసారి రావడంతో పంట పొలాలు ఎండుతున్నాయి. రోజు రోజుకు ఎండిపోతున్న పంట పొలాల ఎకరాల సంఖ్య పెరిగిపోతూ అన్నదాతలకు శోకాన్ని మిగిలుస్తున్నాయి. ఇప్పటికే సుమారు వెయ్యి ఎకరాల వరి పంట నీరు లేక ఎండిపోయినట్లు రైతులు చెబుతుండగా పంట చేతికొచ్చేసరికి మరికొంత నష్టం జరిగే అవకాశాలు ఉన్నాయని అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొద్ది రోజుల్లో చేతికొచ్చే పంట ఎండిపోతుండగా అన్నదాతల తిప్పలు, ప్రయత్నాలు చూస్తుంటే బాధ కలుగుతుంది. ట్యాంకర్ల ద్వారా నీటిని కొనుగోలు చేసి పంట పొలాలకు కొందరు రైతులు అందిస్తుండగా, మరికొందరు రైతులు ఆకాశం వైపు ఎదురుచూస్తూ వరుణుడి కరుణ కోసం ప్రార్థిస్తున్నారు. ఇలా అనేక రకాల తిప్పలు పడుతున్న అన్నదాతలు కొందరు తప్పని పరిస్థితుల్లో చేతులెత్తేసి పశువులకు మేతగా వదలు వేస్తున్నారు. గతంలో రాజపేటలో ఎండిన పంటలపై అధికారులకు విన్నవించుకోగా, ఇటీవల కుర్రారం గ్రామానికి చెందిన తరిగొప్పుల మల్లయ్య తాను సేద్యం చేసిన రెండున్నర ఎకరాల పంట కళ్ళముందే ఎండిపోవడంతో మనస్థాపానికి గురవుతున్నారు. ఇటీవల రాజపేట మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ శాఖ అధికారిని మాధవి వరి పంట ఎండిపోయిన వివరాలను సర్వే చేయగా 413 ఎకరాలు పంట ఎండిపోయినట్లు అట్టి నివేదిక అధికారులకు పంపినట్లు చెప్పారు. మరికొంత పంట కూడా నష్టం వాటినే పరిస్థితులు ఉన్నాయని ఆమె వివరించారు. కాగా రైతుల వారీగా నష్టం వివరాలను అధికారులు కోరలేదని ఏవో మాధవి చెప్పారు. ఈ యాసంగి పంట మండలంలో 16,603 ఎకరాలు వరి సేద్యం చేయగా 17 ఎకరాలలో మొక్కజొన్న, 26 ఎకరాలకు పైగా కూరగాయల్లో పంటలు సేద్యం చేసినట్టు తెలిపారు. గత ఏడాది వరి పంట 16,800 ఎకరాలు సేద్యం చేసినట్లు ఈసారి తక్కువ సేద్యం చేయగా అందులో పంటలు భూగర్భ జలాలు అడుగంటి పోవడం వల్ల ఎండిపోతున్నాయని చెప్పారు. మండలంలో 35,000 ఎకరాల సేద్యానికి అనుకూలంగా ఉందని పూర్తి పంటలు బోర్లు బావుల ద్వారానే పండిస్తున్నారని ఏ. ఓ చెప్పారు. రాజపేట మండలంలో ప్రతి సంవత్సరం పంట చేతికొచ్చే సమయంలో వడగండ్ల బీభత్సం సేద్యమయ్యే పంటలో తప్పకుండా 10 శాతం నష్టం కలిగిస్తూ రైతులను ఆందోళనకు గురి చేస్తూ అప్పుల ఊబిలో కోరుకు పోయేలా చేస్తుంది. వీటికి తోడు రైతుబంధు అమలు జరుగుతున్నప్పటినుండి యేసయ్య సేద్యానికి అవసరమయ్యే ప్రభుత్వం సబ్సిడీపై అందించడం లేదు. దీంతో రైతులు ఒకింత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాల్వలు లేకుండా పంట సేద్యం ఎంతో శ్రమించి చేయడం రాజపేట మండల రైతులకు మరొక శాపంగా మారింది. ఇలా పంట సేద్యం మొదలుకొని విక్రయించే వరకు ఆరుగాలం శ్రమిస్తున్న అన్నదాతలకు అడుగడుగునా కష్టాలు నష్టాలే కలుగుతున్నాయి. పాలకులను ప్రజాప్రతినిధులను మారుస్తున్నప్పటికీ రైతుల కష్టాలు మారడం లేదని తలరాతలు అలాగే ఉన్నాయని ఆందోళన చెందుతున్నారు. భూగర్భ జలాలపై ఆధారపడకుండా కాలువల ద్వారా రాజపేట మండల రైతులకు సాగునీరు అందించాలని, అప్పటివరకు ఎండిన నష్టపోయిన పంటలకు ప్రత్యేక నిర్ణయం తీసుకొని రాజపేట మండలం రైతులకు ప్రభుత్వం పరిహారం చెల్లించాలని రైతుల కోరుతున్నారు. మార్చి 6వ,తేదీన రైతు వేదిక భవనంలో రైతులతో కలిసి అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడిన విధంగా ఎండిన పంటలను వెంటనే సర్వే చేసి, గతంలో వడగండ్ల వలన నష్టపోయిన రైతులకు కూడా పరిహారం ఇవ్వాలనే విషయాన్ని వెంటనే అమలు చేయాలని రాజపేట మండల రైతులు కోరుతున్నారు. అతివృష్టి, అనావృష్టి వల్ల, వడగండ్ల వల్ల, అడవి పందులు, నెమళ్లు, కోతులు వల్ల జరిగే పంటల నష్టాలకు రైతును యూనిట్ గా ప్రకటించి తగిన పరిహారం అందించాలని లేనిపక్షంలో భవిష్యత్తులో పంటల సేద్యం రాజపేట మండలంలో తక్కువ అయ్యే పరిస్థితులు ఉంటాయని ఆందోళన చెందుతున్నారు.

నిరంకుశ బీజేపీని ఓడించండి... కాంగ్రెస్‌ను గెలిపించండి

- ఉద్యోగాలు, ఇండ్ల విషయంలో మోడీ, కేసీఆర్ ప్రజలను మోసం చేశారు
- తెలంగాణలో కాంగ్రెస్, బీజేపీమధ్యనే పోటీ
- దేశంలోనే నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గంలో అత్యధిక మెజార్టీ రానుంది
- నలమాదవ ఉత్తమ్ కుమార్ రెడ్డి భారీనీటిపారుదల పౌర సరఫరా శాఖమంత్రి



నవతెలంగాణ-మఠంపల్లి

దేశంలో నిరంకుశ మోడీ పాలను అంతమొందించేందుకు బీజేపీని ఓడించాలని,కాంగ్రెసును గెలిపించాలని భారీ నీటిపారుదల శాఖమంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈనెల 30 నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గం స్థాయి సన్నాహక సమావేశం మట్టపల్లిలో జరగబోతుంది ఈసందర్బంగా ఏర్పాట్లు పరిశీలించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. దేశంలో రాష్ట్రంలో ఇప్పటివరకు అధికారంలో ఉన్న మోడీ, కేసీఆర్ ఇద్దరు ప్రతి పేదవాడికి ఇండ్లు నిర్మిస్తామని, నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మోసం చేశారన్నారు. మోడీ రైతులను సంపన్నులు చేస్తానని 2016 నుండి22 వరకు నమ్మబలికి రైతులు మోసం చేశారన్నారు. మద్దతు ధర చట్టం చేయాలని,రైతులు వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని పోరాటం చేసిన రైతులను 730 మంది రైతు చనిపోయేందుకు కారకులు అయ్యారన్నారు.దేశ చరిత్రలోనే మోడీపాలనలో పార్లమెంటు వ్యవస్థ ధ్వంసం అయిందన్నారు. చివరి పార్లమెంటు సమావేశంలో 146 మంది ఎంపీలను సస్పెండ్ చేసిన చరిత్ర మోడీ దన్నారు. తెలంగాణ ఏర్పాట్లు సందర్భంగా ఇచ్చిన హామీలు కాజీపేట రైల్వే స్టేషన్, బయ్యారం స్టీల్ ప్లాంట్, గిరిజన యూనివర్సిటీల ఏర్పాటు తుంగలో తొక్కారన్నారు.ఇండియా కూటమి అధికారంలోకి రాబోతుందని రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయమన్నారు. తెలంగాణలో 13 ఎంపీ స్థానాలు గెలుస్తామనిధీమా వ్యక్తం చేశారు. నల్గొండ పార్లమెంటు స్థానంలో ఉన్న ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మూడు లక్షల పైగా మెజార్టీ సాధించా మన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో దేశంలో అత్యధిక మెజార్టీ వస్తుందని, నల్గొండ పార్లమెంటు పరిధిలో వీర కాంగ్రెస్ సైనికులు ఉన్నారన్నారు. చెమటోడ్చి రక్తం ధారబోసి దశాబ్దాలుగా జిల్లాలో కాంగ్రెస్ ను ముందు బాగా నుంచుతున్నారన్నారు. ఈసందర్భంగా వారికి సెల్యూట్ చేస్తున్నానన్నారు. ఎన్నికల అనంతరం బిఆర్ఎస్ కనుమరు గైపోతుందన్నారు. సమావేశానికి కావలసిన ఏర్పాట్లు కమిటీలను పట్టించారు. మూడు వేల మందికిపైగా ముఖ్య కార్యకర్తలు రానున్నారని అందుకు కావాల్సిన ఏర్పాట్లు చేయాలని నాయకులకు సూచించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు చెవిటి వెంకన్నసీనియర్ నాయకులు సామల శివారెడ్డి, మంజు నాయక్, ఎండి నిజాముద్దీన్, తన్నీరు మల్కార్జున్, దొంగర వెంకటేశ్వర్లు, రామిశెట్టి అప్పారావు, కరీం, జహంగీర్, హుజూర్నగర్ మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ గేల్లి అర్చన రవి,కోత్ సంపత్ రెడ్డి, కిషోర్ రెడ్డి, మాసట్టి వెంకటేశ్వర్లు, గెల్లి విద్యాసాగర్, వంగవీటి వేణుగోపాలరావు, పోలిశెట్టి నర్సింహరావు, రమేష్ ,భీముడు, ఎం ఎం యాదవ్, సక్రు, ఎల్లారెడ్డి ,సైదులు తదితరులు పాల్గొన్నారు.

హోలీ సంబరాలు



ఆలేరుటౌన్ :ఆలేరు పట్టణం మరియు మండలంలోని పలు గ్రామాలలో రంగుల హరివిల్లులలో హెూలీ వేడుకల సంబరాలు అంబరాన్ని అంటాయి. రంగులు పూసుకొని నిన్న పెద్ద అని తేడా లేకుండా కలసి నృత్యాలు చేస్తూ గల్లీ గల్లీ తిరుగుతూ యువత ఓలి వేడుకలు నిర్వహించారు. ఈ సంధర్భంగా పలువురు మాట్లాడుతూ ప్రజలందరూ ఐకమత్యంగా ఉండాలని సూచిస్తూ వేడుకలుకుల మతాలకతీతంగా నిర్వర్తించడం జరు గుతుందన్నారు. ఆలేరు పట్టణం మరియు సాయి గూడెం, బహదూర్ పేట, మండలంలోని కొలనుపాక, రాఘవపురం, బైరాన్ నగరము, టంగుటూరు, షారాజీపేట, పటేల్ గూడెం ,శ్రీనివాస్పురం, శివలాల్తాండ, కందిగడ్డ తండా, గుండ్ల గూడెం, తూర్పు గూడెం, గోలనుకొండ ,మంతపురి, శర్బానాపురంలలో యువత రంగులు చల్లుకుని కేరింతలు కొట్టారు. ఒకరికొకరు హెూలీ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఆలేరు ఎమ్మెల్యే , రాష్ట్ర ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్య, మాజీ శాసనసభ్యులు బూడిద భిక్షమయ్యగౌడ్ నియోజకవర్గ ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు.

రాజపేట:మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం హెూలీ పండుగ సంబరాలను ఘనంగా జరుపుకున్నారు. ఉదయాన్నే ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటూ పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. బిజెపి రాజపేట మండల పార్టీ అధ్యక్షులు దాచేపల్లి రాజు పిలుపుమేరకు రాజపేటలో అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు ఉద్యోగులు వ్యాపారస్తులు పోలీసులు, ప్రజా ప్రతినిధులు నాయకులకు రంగులు చల్లుకుంటూ పండుగ లో పాల్గొన్నారు.



అలాగే మండలంలోని పారుపల్లి, బంధువుల నమిలే కురారం సోమవారం వెంకటాపురం తదితర గ్రామాలలో సోమవారం మండల ప్రజలు హెూలీ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. హెూలీ సంబరాల్లో భాగంగా యువతతో హెూలీ సంబరాల్లో పాల్గొన్న బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ కూడా పాల్గొన్నారు.



పిల్లలమర్రిలో ఘనంగా రథోత్సవం

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రి శ్రీ చెన్నకేశవ స్వామి 120 వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం తెల్లవారుజామున రథోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయం నుంచి గ్రామ పురవీధుల్లో పురాతనమైన రథంపై స్వామి వార్ల ఉత్సవ విగ్రహా లను ఉంచి ఊరేగించారు. అనంతరం హెూలీ వేడుకలను జరుపుకున్నారు. డీజే పాటలకు మహిళలు, యువత రంగులు చల్లుకుంటూ, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా గడిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రాజబాబు రెడ్డి, కౌన్సిలర్ బచ్చలకూరి శ్రీనివాస్, వంశపారంపర్య ధర్మకర్త ఉమ్మెంతల ఆహ్లాదరావు, ఉమ్మెంతల హరిప్రసాదరావు, అర్చకులు మరింగంటి వరదాచార్యులు, ముడుంబై రఘువరన్ ఆచార్యులు, దరూరి రాఘవాచార్యులు, గోమఠం రాఘవాచార్యులు, డైరెక్టర్లు చెరుకుపల్లి కృష్ణయ్య, మంగపండ్ల మల్లికార్జున్, కుమ్మరికుంట్ల జానయ్య, చెరుకుపల్లి సైదమ్మ గంపల శంకర్ తదితరులు పాల్గొన్నారు.



చేతికర్రలు, వీల్‌చైర్స్ పంపిణీ

- ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

నవతెలంగాణ-సూర్యాపేట రూరల్

సోమవారం సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని 11వ వార్డు రాయనీగూడెంలోని మల్లు వెంకట నర్సింహారెడ్డి మెమోరియల్ స్కూల్లో కాంటినెంటల్ హాస్పిటల్స్ మరియు ప్రాజెక్ట్ ఎంబ్రేస్ (ఎన్ఆర్ఐ ఫౌండేషన్ మరియు స్పాన్సర్) ఆర్థిక సహాయంతో వృద్దులకు చేతి కర్రలు , కొన్ని రకాల వీల్ చైర్లు,తదితర పరికరాలు మూడు లక్షల రూపాయల విలువైన వస్తువులను పంపిణీ చేశారు. మల్లు లక్ష్మీ మాట్లాడుతూ.. మా గ్రామంలోని వృద్దులకు మూడు లక్షల రూపాయలు విలువైన పరికరాలను అందించడం చాలా సంతోషంగా ఉందని,ముందుకొచ్చి ఆర్థిక సహాయం అందించిన హాస్పిటల్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంటినెంటల్ హాస్పిటల్ ఆర్థో సర్జన్ డాక్టర్ మల్లు అరుణ్ రెడ్డి,మల్లు లక్ష్మీ, మల్లు నాగార్జున రెడ్డి ,మందడి రామ్ రెడ్డి, కమల లింగయ్య, ఎస్ వీరా రెడ్డి, గోపిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి , మోహన్ ,ప్రాజెక్ట్ ఎంబ్రేస్ డైరెక్టర్ తదితరులు పాల్గొన్నారు.



నాటికలతో ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి

- ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ

నాటికలతో ప్రజల్లో చైతన్య తీసుకురావాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు ఆదివారం సాయంత్రం మినీ రవీంద్ర భారత్ లో శ్రీశ్రీరామ విజయంలి పద్య నాటికను ప్రారంభించి మాట్లాడారు అంతకుముందు సాంస్కృతిక కళాభారతి మిని రవీంద్రభారతి ఆడిటోరియాన్ని జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈనెల 30 నుంచి పద్య సాంఘిక నాటిక పోటీలు జాతీయ స్థాయిలో జరగబోతున్నాయని తెలిపారు. ప్రజల్లో అవగాహన కలిగించే విధంగా నాటికలు ఉండాలన్నారు.ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్, పొదిలి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



అప్పారి ఆశయాలను సాధించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

ఉమ్మడి రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఉద్యమ నిర్మాత అప్పారి వెంకటస్వామి ఆశయాలను సాధించాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పి శ్రీనివాస్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎస్ నాగేశ్వరరావులు అన్నారు. సోమవారం యూటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో అప్పారి వెంకటస్వామి వర్ధంతి నిర్వహించి మాట్లాడారు. అప్పారి వెంకటస్వామి విద్యారంగా, ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం పోరాడిన ఉపాధ్యాయ సంఘ నాయకుడన్నారు. యుటిఎఫ్ సంఘం బలో పేతానికి జీవితాన్ని త్యాగం చేసిన ఆదర్శమూర్తి అన్నారు. అప్పారి వెంకటస్వామి చేసిన సేవలను స్మరించారు అనంతరం అప్పారి వెంకటస్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టి జనార్ధన్, డివిజన్లోని ఐదు మండలాల బాధ్యులు పిచ్చయ్య మండవ ఉపేందర్ ,మాతంగి శ్రీనివాస్, బచ్చయ్య, నక్క శ్రీనివాస్, సీనియర్ నాయకులు కిషోర్,హమీద్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-రాజపేట

శతకోటి హరేరామ నామ జప యజ్ఞంలో భాగంగా సోమవారం రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో భజన కార్యక్రమం జరిగింది. అత్యంత మహిమగల అతి పురాతన కోరిన కోరికలు తీర్చే శ్రీరామకృష్ణ సాయి మందిరంలో హరే రామ, హరే కృష్ణ నామ నామస్మరణతో మార్మోగింది. సామూహికంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. శ్రీశ్రీశ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బల్ల దామోదర్ , బిర్రు శ్రీనివాసులు, నంగునూరు సోమయ్య, బిర్రు భాగ్య లక్ష్మి, గౌటే బాలరాజు, పెద్ది సంతోష్, నాళ్ల శేఖర్, చామకూర భద్రయ్య, పబ్బోజు రాధమ్మ సట్టు నానీ, కటకం లక్ష్మణ్, ఆడెపు శేఖర్, కునూరు భిక్షపతి, ఉప్పల స్వప్న ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసే తీర్థప్రసాదాలను అందజేశారు. జిల్లా విద్యాశాఖలో ఉద్యోగం చేస్తున్న బుస్సా రమేష్, రాధిక కుటుంబ సభ్యులు, సోమవారం గ్రామానికి చెందిన న్యాయవాది శీలం అశోక రెడ్డి కుటుంబ సభ్యులు ప్రసాదం పంపిణీ చేశారు. అర్చకులు అష్టోత్తర పూజలు చేయగా ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు. దాత నాల్ల శేఖర్ భజనల్లో పాల్గొన్న పిల్లలకు ప్రత్యేకంగా బహుమతులు అందజేశారు.

సామాజిక స్థితిగతుల అధ్యయనం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

మహాత్మాగాంధీ యూనివర్సిటీ ఆధ్వర్యంలో అన్నపర్తి గ్రామంలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ వేసవి కాలం శిబిరం కార్యక్రమంలో వాలంటీర్లు సోమవారం మూడవరోజు కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని సామాజిక రాజకీయ ఆర్థిక ఆరోగ్య స్థితిగతులను అధ్యయనం చేసేందుకు సర్వే నిర్వహించారు. ఈ సర్వే ద్వారా గ్రామంలో నెలకొన్న వాస్తవిక స్థితిగతులను అంచనా వేయడం సులువుతుందని తద్వారా రాబోవు రోజుల్లో సైతం ఇదే గ్రామాన్ని ఎంచుకొని దీర్ఘకాలిక ప్రణాళికలకు సులువుతుందని ప్రోగ్రాం అధికారి బి వీరస్వామి తెలిపారు. వేసవి కాల శిబిరాన్ని సందర్శించిన ప్రిన్సిపాల్ డా ప్రేమ్ సాగర్ మాట్లాడుతూ వాలంటీర్లు గ్రామీణ స్థితిగతులను ఆకలింపు చేసుకొని అధ్యయనానికి అన్వయించుకొని పరిష్కారాలు సూచించేందుకు పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా ప్రేమ్ సాగర్, ప్రోగ్రాం అధికారి బి వీరస్వామి, జి సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

టెట్ అర్హత పరీక్ష ఫీజు తగ్గించాలి

నవతెలంగాణ-చండూరు

టెట్ అర్హత పరీక్ష ఫీజు తగ్గించాలని సీఐటీయూ మండల కన్వీనర్ జేరిపోతుల ధనంజయ గౌడ్ అన్నారు. సోమవారం ఆయన పట్టణంలో విలేకరులతో మాట్లాడుతూ.. ఈ నోటిఫికేషన్‌లో టెట్ అర్హతకు సంబంధించిన విధివిధానాలు తెలియజేయడం జరిగినదన్నారు. కానీ పరీక్ష సంబంధించిన ఫీజు అమాంతంగా పెంచడం పట్ల ఆవేదన వ్యక్తపరిచారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో పోటీ పరీక్షల ఫీజు పెంచకుండా పరీక్షలు నిర్వహిస్తామని హామీ ఇచ్చినప్పటికీ అది మరిచి ఇప్పుడు 2011 నుండి 2017 వరకు రూ.200 ఉండేది. 2022లో రూ.300గా నిర్ణయం చేయబడినదన్నారి. 2023 సెప్టెంబర్లో నిర్వహించిన పరీక్షకు రూ .400 తీసుకున్నారని తెలిపారు. ఒక పేపర్ రాసిన రెండు పేపర్లు రాసిన రూ.400 కంటే ఎక్కువ మించలేదన్నారు. ఇప్పుడు రూ రూ.1000 కు పెంచడం బాధాకరమన్నారు. ఒక పేపర్ కు వెయ్యి రెండు పేపర్లు రాస్తే రూ.2000 వేలకు చేశారన్నారు. పోటీ పరీక్షల ఫీజు పెంచమని మేనిఫెస్టోలో పెట్టి ఇప్పుడు నిరుద్యోగుల దగ్గర ఫీజులు వసూలు చేయడం అంటే మోసం చేసినట్టే అని విమర్శించారు. పెంచిన టెట్ పరీక్ష ఫీజును వెంటనే తగ్గించాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.

వన్యప్రాణులకు నిలయం...
నాగార్జునసాగర్ ఏకో అర్బన్ పార్క్

- చూపరులను విశేషంగా ఆకట్టుకుంటున్న ఏకో పార్క్
- అడవిలో జలం.. వన్యప్రాణులకు అభయం
- వేసవిలో జంతువుల దాహార్తి తీర్చేందుకు నీటి కుంటలు
- అవసరాన్ని బట్టి సోలార్ బోర్ల ఏర్పాటు
- వేటగాళ్లను కట్టడి చేసేందుకు సీసీ కెమెరాలు
- అటవీప్రాంతంపై నిఘాకు బేస్‌క్యాంపులు
- ఎప్పటికప్పుడు తొట్లలో నీటిని నింపుతున్న అటవీ శాఖ అధికారులు
- వేసవిలో వన్యప్రాణుల సంరక్షణకు ప్రత్యేక చర్యలు





నవతెలంగాణ-నాగార్జునసాగర్


ప్రపంచంలోనే అతిపెద్ద మానవ నిర్మితంగా ఉన్న నాగార్జునసాగర్ ప్రాజెక్టు, పవర్ హౌజ్, రిజర్వాయర్, బుద్ధుడు నడయాడిన నేల బుద్ధవనం, నాగార్జున



కొండ, మ్యూజియం పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. దీనితో నూతనంగా నల్లమల అటవీ ప్రాంతంలో ప్రకృతి ప్రేమికులు కృష్ణమ్మ సోయగాలు తిలకించేందుకు, ప్రకృతిని ఆస్వాదించేందుకు 1.5కోట్లతో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్ వన్యప్రాణుల అటవీకోర్ ఏరియాలో ఏకో అర్బన్ పార్కు, సఫారీ ట్రిప్ లను నాగార్జునసాగర్-హైదరాబాద్,నాగార్జున సాగర్-నల్లగొండ రహదారుల (సమ్మక్క-సారక్కల) వెంట నెల్లికల్లు వద్ద 100 ఎకరాల విస్తీర్ణంలో పర్యాటకులను ఆకట్టుకునేలా అటవీశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.నాగార్జునసాగర్ సమ్మక్క సారక్క వద్ద నుండి 11కిలోమీటర్ల మేర రోడ్ల వెంబడి సఫారీ వాహనంలో నల్లమల ఎత్తైన గుట్టల్లోంచి పచ్చని వృక్షాల మధ్య ప్రయాణించి సాగర్ జలాశయం వెనుక వైపున గల అందాలను పర్యాటకులు తిలకించేందుకు నెల్లికల్లు అటవీ ప్రాంతంలో వాచ్ టవర్ , వ్యూపాయింట్‌ను ఏర్పాటు చేశారు.సందర్శకులు జంతు కార్యకలాపాలు, సరీసృపాలు గుర్తించడం మరియు పక్షులను చూడగలిగేలా సఫారీ మార్గమును రూపొందించబడింది.పర్యాటకులు, ప్రకృతి ప్రేమికులకు ఏకో అర్బన్ పార్క్ మరింత కనువిందు చేయనుంది.

వేసవిలో వన్యప్రాణుల దాహం తీర్చడానికి సాగర్ ఫారెస్ట్ అధికారులు పక్కా ప్రణాళిక

వేసవిలో వన్యప్రాణుల సంరక్షణ కోసం, దాహం తీర్చడానికి సాగర్ ఫారెస్ట్ అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు సాగుతున్నారు.అసలే ఎండాకాలం ఏడాది ప్రారంభం నుండే ఎండలు మండుతుండటం అడవుల్లో నీటి వనరులు ఎండిపోతుండడంతో జంతువులు దప్పికతో అలమటిస్తుంటాయి. ఈ క్రమంలో నాగర్జున సాగర్ అమ్రాబాద్ ఫారెస్ట్ రేంజ్ లో వన్యప్రాణుల సంరక్షణకు అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. వేసవి నేపథ్యంలో పక్కా ప్రణాళిక ప్రకారం నాగార్జునసాగర్ ఫారెస్ట్ అధికారులు ముందుకుసాగుతున్నారు. వన్యప్రాణుల దాహార్తిని తీర్చడం కోసం అడవుల్లో కృత్రిమంగా నీటివనరులను ఏర్పాటు చేస్తున్నారు. అడవిలో రకాల జీవులు సంచరిస్తుంటాయి. ఎండాకాలంలో నీటి కోసం ప్రత్యేకంగా నీటి గుంటలు, సోలార్ బోర్ ఏర్పాటు చేసి వన్యప్రాణులు ఎక్కువగా సంచరించే ప్రాంతాలు, నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రదేశాలను గుర్తించి వాటి నిర్మాణం చేపట్టారు. మరో వైపు వన్యప్రాణుల వేటగాళ్లపై దృష్టిసారించారు. నీటివనరుల వద్ద వేటగాళ్ల ఉచ్చులకు వన్యప్రాణులు బలికాకుండా ఉండేందుకు నిరంతరం గస్తీ, వాచ్ టవర్స్, కెమెరా ట్రాప్స్ ఏర్పాటు చేశారు.అడవిలో అడవి దున్న, ముళ్లపందులు, జింకలు, నీల్ గాయ్, దుప్పులు, అడవి కోళ్ళు, నెమళ్ళు,



కుందేలు,అడవి పందులు మొదలగు జీవ జాతులు సంచరిస్తుంటాయి. ఎండాకాలంలో నీటి కోసం అడవిలో నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రదేశాల్లో, వన్యప్రాణులు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో వీటిని నిర్మాణం చేపట్టిన్నట్టు ఫారెస్ట్ అధికారులు తెలిపారు. వన్యప్రాణులకు అడవిలో నీటిని అందించడంతో నీటి జాడలు వెతుక్కుంటూ గ్రామాల్లోకి వచ్చే అవకాశం తక్కువగా ఉంటుందని, నీటి లభ్యత ఉన్న చుట్టుపక్కల గడ్డిమొలిచి ఎండాకాలంలో ఆహార లభ్యత కూడా మెరుగయ్యే అవకాశం ఉంటుంది. వన్యప్రాణుల సంఖ్య గణనీయంగా పెరుగుతుండడంతో వాటి సంరక్షణకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.



వేటగాళ్ల పై ప్రత్యేక కన్ను
సర్వేశ్వర్, ఫారెస్ట్ డివిజన్ అధికారి

ప్రతి యేడాది వన్యప్రాణుల దాహార్తి తీర్చడం కోసం అటవీశాఖ అధికారులు నీటి కుంటలను ఏర్పాటు చేయడంతో వాటి పరిసర ప్రాంతాల చుట్టూ జీవాల ఉనికి ఎక్కువగా ఉంటుంది. ఈ క్రమంలో ఆ ప్రదేశాలపై వేటగాళ్ల దృష్టి సారించారు. ఇదే అదునుగా నీటి కుంటల చుట్టూ అడవి జంతువులు తిరిగే ప్రదేశాల వద్ద ఉచ్చులు ఏర్పాటుచేస్తున్నారు. నీటి కుంటల చుట్టుపక్కల వేటను కొనసాగిస్తూ అటవీ జంతువులపై దాడులు నిర్వహిస్తున్నారు. వేటగాళ్లకు జంతువులు బలికాకుండా దృష్టి అటవీశాఖ అధికారులు చర్యలు చేపడుతున్నాం.

నాగార్జునసాగర్ నల్లమల అటవీ ప్రాంతంలో ప్రకృతి ప్రేమికులు కృష్ణమ్మ సోయగాలు తిలకించేందుకు, ప్రకృతిని ఆస్వాదించేందుకు సఫారీ ట్రిప్ సఫారీ వాహనంలో వ్యూపాయింట్ వరకు ఉన్న ఐదు కిలోమీటర్ల దూరం ప్రయాణించినందుకు రూ.1000, వ్యూపాయింట్ నుంచి సహజ అడవిలో మొత్తం 12 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తే రూ.1500ల టికెట్ ధరలు నిర్ణయించామన్నారు. సఫారీ వాహనంలో ఎనిమిది మంది కూర్చునేందుకు వీలుంటుందని, రోజూ ఈ ట్రిప్పులు ఉదయం ఆరు గంటల నుంచి 10 గంటల వరకు, తిరిగి మధ్యాహ్నం నాలుగు గంటల నుంచి సాయంత్రం 6.30 గంటల వరకు ఉంటాయన్నారు. పర్యాటకులు ప్రకృతి ప్రేమికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నీటి కుంటల చుట్టూ నిఘా..- రాఘవేందర్ రావు, ఫారెస్ట్ రేంజ్ అధికారి

అడవి జంతువుల నీటి అవసరాల కోసం శాశ్వత, తాత్కాలిక ఏర్పాట్లు పూర్తి చేశాం. సోలార్ నీటి పంపులు, సాసర్ పిట్స్, చెక్ డ్యాంలు నిర్మించి ఎప్పుడు నీరు ఉండేలా చర్యలు తీసుకుంటున్నాం. అటవీ రక్షణ కోసం వాచ్ టవర్స్, అక్కడక్కడ కెమెరా ట్రాప్స్ ఏర్పాటు చేశాం. నీటి వనరుల చుట్టూ 24 గంటలు ఫారెస్ట్ సిబ్బందితో గస్తీ నిర్వహిస్తున్నాం. అటవీ జంతువులు వేటగాళ్ల బారిన పడకుండా గట్టి నిఘా ఏర్పాటు చేశాం.

వన్య ప్రాణులు తాగేందుకు సాసర్‌పిట్‌లు... రమేష్.ఎఫ్.ఎస్.ఓ

వన్య ప్రాణులకు ఎండాకాలంలో తాగునీటికి ఇబ్బంది ఏర్పడకుండా సాసర్‌పిట్‌లు ఏర్పాటు చేశాం.

వాటిలో ట్రాక్టర్ల సాయంతో నీటితో నింపుతున్నాము వేసవిలో అడవిలో సహజంగా ఉండే నీటి వనరులు ఎండిపోతాయి. దీంతో వన్యప్రాణులకు తాగునీటి సమస్య తలెత్తకుండా అన్ని చర్యలు చేపడుతున్నాం. సాసర్‌పిట్ల వద్ద కెమెరాలు అమర్చాం.



కోదాడ వాసి సాయికుమార్‌కు డాక్టరేట్

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణానికి చెందిన దేవపొంగు సాయికుమార్ సేవా దృక్పథంలో ఏసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ కోయంబత్తూర్ వారు డాక్టరేట్ ప్రదానం చేయడంతో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ బెజవాడ శిరీష శ్రావణ్ , బెజవాడ శ్రావణ్ యువసేన సభ్యులు కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మ సమాజ్ పార్టీతోనే బహుజనుల రాజ్యాధికారం సాధ్యం



నవతెలంగాణ-చండూర్

తెలంగాణ రాష్ట్రంలో బహుజనుల (బీసీ, ఎస్సీ, ఎస్టీ)ల రాజ్యాధికారం ఒక్క ధర్మ సమాజ్ పార్టీ తోనే సాధ్యం సాధ్యమవుతుందని ఆ పార్టీ జిల్లా కన్వీనర్, శ్రీను అన్నారు,సోమవారం ధర్మ సమాజ్ పార్టీ చండూరు మండల కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి హాజరై మాట్లాడారు....రాష్ట్ర అధ్యక్షులు డా,, విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు డీస్పీ పార్టీని గ్రామ స్థాయి వరకు బలోపేతం చేయనున్నట్లు తెలిపారు. దేశంలో, మన తెలంగాణలో 90% ప్రజలు వేల ఏళ్లగా కుల వ్యవస్థ కారణంగా పీడనకు వివక్షతకు గురై విద్యకు, భూమికి, సంపదకు, రాజ్యాధికారానికి దూరమై దుర్భరంగా బతుకుతూ తరతరాలుగా తమ జీవితాన్ని కోల్పోయారు,అలాంటి ప్రజల బాధల నుండి విముక్తి కల్పించడానికే ధర్మ సమాజ్ పార్టీ పుట్టింది అన్నారు. పార్టీ సభ్యత్వలను చండూరు మండలంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కో కన్వీనర్, శంకర్ మహారాజ్, శ్రీశైలం మహారాజ్, సుమన్ మహారాజ్, మధు , వెంకట్, రాజ్ కుమార్ మహారాజ్, సదానంద్ పాల్గొన్నారు.

ఆలయ పున:ప్రతిష్ఠాపన ఉత్సవాలు



నవతెలంగాణ-శాలిగౌరవం

మండలంలోని గురజాల గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ విశాలాక్షి సమేత కాశీ విశ్వనాథేశ్వర స్వామి ఆలయ పున:ప్రతిష్ఠాపన ఉత్సవాలు మంగళవారం ప్రారంభమై 27 వరకు మూడు రోజుల పాటు కొనసాగనున్నాయి. ప్రతిష్ఠ కార్యక్రమలు వేద పండితులతో ఈ కార్యక్రమాలు జరుగుచున్నవి. రూ.50 లక్షలు ప్రభుత్వం మంజూరు చేయగా, మరియు గ్రామ ప్రజలు విరాళాలు సుమారు కోటి రూపాయలు దాతలు అందించారు. మొత్తం రూ.1.5 కోట్ల నిధులతో నిర్మించిన ఈ ఆలయానికి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.



ప్రతిష్ఠాపన రోజువారీ కార్యక్రమాలు:

గురజాల గ్రామంలో దాదాపుగా 400 సంవత్సరాల పూర్వం మన పూర్వీకులచే ప్రతిష్ఠించబడిన పూజింపబడుతున్న ఈ ఆలయ పున:ప్రతిష్ఠ మహోత్సవాలు సోమవారం- గణపతి పూజ, పుణ్యాహచనం, మాతృకాపూజ, రక్షబంధన దీక్ష దారుణ, అఖండదీపస్థాపన, 26న (మంగళవారం)గురుప్రార్థన మండప దేవత పూజలు, మూలమంత్ర జపములు, జలధి వాసఉద్ధాపన, అష్టోత్తర శత కళాభిషేకం,27న (బుధవారం) గురుప్రార్థన మండప దేవతాపూజలు, హోమాలు, యంత్ర ప్రతిష్ఠలు, విగ్రహ ప్రతిష్ఠలు, ప్రాణ ప్రతిష్ఠ, 28న (గురువారం)రోజున అభిషేకాలు ప్రథమ పూజలు కార్యక్రమాలు జరుపబడును. ఈ కార్యక్రమాలు దేవాలయ కమిటీ సభ్యులు మరియు గ్రామ ప్రజలు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.

సమస్యలను పరిష్కరించాలని మౌన ప్రదర్శన

నవతెలంగాణ-కోదాడరూరల్

జిల్లా పెట్రోల్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెట్రోలియం డీలర్లు ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మౌన ప్రదర్శన సోమవారం నిర్వహించారు. ముందుగా గుడిబండ రోడ్డు లో గుడుగుంట్ల అప్పయ్య ఫంక్షన్ హాల్‌లో సమావేశాన్ని పట్టణంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు ఇమ్మడి రమేష్ మాట్లాడుతూ తాము దశాబ్దాల కాలంగా పెట్రోల్ బంకులను నిర్వహిస్తున్నామన్నారు. వినియోగదారులకు కావలసిన అన్ని రకాల సేవలను సదుపాయాలను అందిస్తున్నామన్నారు.



తమకు ఆయిల్ కంపెనీలు చెల్లిస్తున్న కమిషను గత ఏడు సంవత్సరాలుగా ఎలాంటి పెంపుదల లేకుండా చెల్లిస్తున్నారన్నారు. బంకులలో నిర్వహణ ఖర్చులు విద్యుత్ చార్జీలు తదితర ఖర్చులు పెరగడంతో ప్రస్తుతం తమకు వచ్చే కమిషన్ సరిపోవడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ కమిషను పెంచడంతోపాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం డీలర్లు నోటికి నల్ల వస్త్రాన్ని కట్టుకొని మౌన ప్రదర్శన చేశారు. ఈ కార్యక్రమంలో డీలర్లు గరినే శ్రీధర్, వంగవీటి లోకేష్ ,గన్నవరపు నాగరాజు, శేషు, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.